ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 52 | గురువారం 20 నవంబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



# ప్రేమ స్వరూపం ..శ్రీ సత్యసాయి

- అందరినీ ప్రేమించు.. సేవించు ఇదే ఆయన నినాదం..
- ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు..
- ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి.
- రూ.. వంద నాణెం..స్టాంప్ బిళ్లలు ఆవిష్కరించిన ప్రధాని..

**పుట్టపర్తి, నవంబర్ 19 :**
శ్రీ సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతి రూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి.' అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను (మిగతా 2లో)



# దైవాంశ సంభూతుడు బాబా

- సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం..
- 1600ల గ్రామాల్లో 30లక్షల మందికి తాగునీరు..
- 140దేశాల్లో, 200ల కేంద్రాల్లో శ్రీ సత్యసాయి ట్రస్ట్
- భూమిపై మనంచూసిన దేవుడు ఆయనే.. సిఎం చంద్రబాబు

**పుట్టపర్తి, నవంబర్ 19 :**
విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన.. మనం చూసిన దైవస్వరూపం సత్యసాయిబాబా అని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో చంద్రబాబు మాట్లాడారు. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్, పలువురుమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. ప్రపంచమంతా ప్రేమను పంచారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. (మిగతా 2లో)



# నేనూ రైతు బిడ్డనే.!

- వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం గాడిన పెట్టి ముందుకెళ్తున్నాం..
- సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లతో సాగుతున్నాం..
- రైతులు సేంద్రీయ వ్యవసాయంతో సాగాలి..
- పంటలను విదేశాలకు ఎగుమతి చేసే దశ రావాలి..
- రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు జమ
- అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు..



**కడప, నవంబర్ 19 :**
వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు పునరుద్ఘాటించారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు చక్కదిద్దుతున్నామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ముందుకు తీసుకుని వెళుతున్నామని అన్నారు. కడప జిల్లాలో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. తాను కూడా రైతు బిడ్డనే అని చెప్పిన చంద్రబాబు, తనకు రైతుల సమస్యలు బాగా తెలుసని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. కడపజిల్లా పెండ్లిమర్రిలో ఈ సాయంత్రం నిర్వహించిన రచ్చబండ లో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలు వెల్లడించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అమలు చేశామని చంద్రబాబు అన్నారు. సూపర్‌సిక్స్ సాధ్యమేనా అని ప్రశ్నించారు.. సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం అన్నారు. రెండో విడత పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశాం అన్నారు. రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు చొప్పున జమ చేశామని అన్నారు. 2024 జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చాను.. నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో.. ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారు.కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేశారు. (మిగతా 2లో)

# పీఎం కిసాన్ విడుదల

## 21 విడత నిధులను విడుదల చేసిన ప్రధాని మోడీ



**చెన్నై, నవంబర్ 19 :**
రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం కింద 21వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విడుదల చేశారు. దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి.పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైంది. పీఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతు (మిగతా 2లో)

# చెవిరెడ్డి ఆస్తుల జప్తు


## మద్యం కుంబకోణంలో కీలక పరిణామం

**అమరావతి, నవంబర్ 19 :**
వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభ కోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ స్కామ్‌లో నిందితుల ఆస్తుల జప్తు పక్రియ కొనసాగుతోంది. ఈక్రమంలో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ ఆస్తుల జప్తునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డి పేరిట ఉన్న ఆస్తుల జప్తునకు ఆదేశాలిచ్చింది. కేవీఎస్ ఇన్‌ఫ్రా (మిగతా 2లో)



## ఆహ్వానం అదృష్టం

- బాబా సేవలు చిరస్మరణీయం.. ఐశ్వర్యా రాయ్


2లో

## బాబా బోధనలు మార్గదర్శనం

ఎన్నో ప్రశ్నలకు బాబా దగ్గర సమాధానాలు దొరికాయి..

సచిన్ టెండూల్కర్..


2లో

## కిడ్నీవ్యాధుల మూలాలపై పరిశోధన

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్



**అమరావతి, నవంబర్ 19 :**
శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన చేసేందుకు ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మూడేళ్ల కాల వ్యవధిలో ఈ పరిశోధన పూర్తిచేసేందుకు.. 3 దశల్లో ఐసీఎంఆర్ రూ.6.2 కోట్లను గ్రాంటు రూపంలో ఇస్తుందని (మిగతా 2లో)

# బాబు కాపీనేత

## ఏది మంచిదైతే అది తనదేనని ప్రచారం
## వైసిపి రైతుభరోసాకు కాపీయే అన్నదాత సుఖీభవ
## మాజీమంత్రి కురసాల కన్నబాబు విమర్శలు

**కాకినాడ, నవంబర్ 19 :**
చంద్రబాబు ఒక కాపీ నేత.. ఎక్కడైనా ఒక బెస్ట్ ఉంటే దాన్ని తీసుకుని ఇది నాదేనని చెప్పుకోవటంలో దిట్ట అని వైసీపీ మాజీమంత్రి కురసాల కన్నబాబు అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం.. వైసీపీ రైతు భరోసా పథకానికి కాపీ.. రైతులను అప్పుల కోసం తిరగొద్దనే లక్ష్యంతో రైతు భరోసా పథకం తెచ్చిన జగన్.. గతంలో చంద్రబాబు హయాంలో ఎన్నికల హామీలు ఎగ్గొట్టడం అలవాటు అయింది. కానీ, జగన్ ఇచ్చిన.. ఇవ్వని హామీలు కూడా అమలు చేశారని పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు అన్నదాత సుఖీభవ పథకం- పీఎం కిసాన్ కు అదనమని చెబుతున్నారు.. తొలి ఏడాది రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారని మాజీమంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. అయితే, గత వైసీపీ హయంలో 53 లక్షల మందికి పథకాన్ని అమలు చేస్తే.. చంద్రబాబు ప్రభుత్వం 7 లక్షల మందికి ఎగ్గొట్టారు అని మాజీ మంత్రి కన్నబాబు పేర్కొన్నారు. 7 లక్షల మందికి తగ్గటమంటే రాష్ట్రంలో రైతులు వ్యవసాయాన్ని వదిలేశారు.. లేకుంటే వలస వెళ్లారు.. వాళ్లకు వ్యవసాయం గిట్టుబాటు కావటం లేదా.. అంటే ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా.. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 53 లక్షల మందికి 34 వేల కోట్లకు పైగా ఇచ్చారు.. ఎన్నికల ముందు



కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్క రైతుకు 40 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక, ఇప్పటి వరకు రూ. 4,685 కోట్లు మాత్రమే ఇచ్చారని కురసాల కన్నబాబు తెలిపారు. ఇవ్వాల్సిన దాని కన్నా ఇంచుమించి 17 వేలకోట్లు కోత పెట్టారు.. కూటమి ప్రభుత్వం రైతులకు మొత్తం 16,746 కోట్లు బాకీ పడింది (మిగతా 2లో)

# ఇందిరమ్మ పేదల నేత

- పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్
- ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం..
- దేశానికే ఆమె పాలన దిక్సూచి
- బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేసిన దమ్మున్న నేత
- ఇందిరమ్మకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం రేవంత్
- జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ



**హైదరాబాదు, నవంబర్ 19 :**
పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు (మిగతా 2లో)

# ప్రేమ స్వరూపం.. శ్రీసత్యసాయి



(మొదటి పేజీ (తరువాయి)

సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. బాలికలకు అందజేసే మొత్తం పోస్టల్ అకౌంట్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్, నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు. ప్రేమ, శాంతితో కూడిన వసుదైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య రంగాల్లో సేవలందించారని పేర్కొన్నారు.

# నేనూ రైతు బిడ్డనే..



(మొదటి పేజీ (తరువాయి)

మహానాడు ద్వారా కడప గడ్డపై టీడీపీ సత్తా ఏంటో నిరూపించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని అన్నారు. అయితే రైతులు ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టి లాభాలు పెంచుకోవాలని సూచించారు. మనం పండించిన పంటలను ఇతర దేశాలకూ ఎగుమతి చేయాలి,ఇతర దేశాలకు ఎగుమతి చేస్తేనే రైతులకు ఆదాయం వస్తుంది,పాత పద్ధతిలోనే వ్యవసాయం చేస్తామంటే.. రైతులకు ఇబ్బందులు వస్తాయన్నారు. రైతుల అభివృద్ధి కోసం పంచ సూత్రాలు తీసుకొచ్చాం..పంచ సూత్రాలను రైతులు అమలు చేస్తే.. సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలన్నారు. డబల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రంలో ఎప్పుడూ లేని అభివృద్ధి చేస్తున్నాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం జనసేన, బీజేపీతో కలిసి పనిచేస్తున్నాం అని అన్నారు. నేనూ రైతుబిడ్డనే.. మా నాన్నకు వ్యవసాయంలో సహాయం చేసేవాడిని. ఎన్ని ఇబ్బందులొచ్చినా.. నదుల అనుసంధానం పూర్తి చేస్తా..నదుల అనుసంధానం పూర్తి చేసి.. అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇస్తాం,రైతులకు రూ.10 వేల కోట్ల విలువైన విద్యుత్‌ను ఉచితంగా ఇస్తున్నాం. రాయలసీమలో పుట్టాను.. రాయలసీమ ప్రజల కష్టాలు తెలుసు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు విస్మరిస్తే రాయలసీమ ఎడారి అవుతుందన్నారు, రాయలసీమ ప్రజల్లో ఆశలు చిగురింపచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

# శతజయంతికి ఆహ్వానం అదృష్టం




**పుట్టపర్తి, నవంబర్ 19 :**

సత్యసాయి శతజయంతికి తనను ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నానని నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ పేర్కొన్నారు.. సత్యసాయి బోధనలు ప్రపంచానికి మార్గదర్శనం చేశాయన్నారు.. సత్యసాయి ట్రస్ట్ ఎన్నో విద్యా సంస్థలు పెట్టి పేదలకు ఉచిత విద్య అందిస్తోందని కొనియాడారు. తాజాగా సత్యసాయి శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో ఐశ్వర్యరాయ్ ప్రసంగించారు. ప్రజలకు సత్యసాయి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సత్యసాయి జన్మించి వందేళ్లు గడిచింది. ఆయన భౌతికంగా మనతో లేకపోయినా.. లక్షలాది మంది గుండెల్లో ఎప్పుడూ కొలువై ఉంటారు. బాబా నేర్పిన పాఠాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. సత్యసాయి బాబా ఆచరించిన విధానాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయన్నారు. ఆయన ఎప్పుడూ ఒక మాట చెప్పేవారు. 'నిజమైన నాయకత్వం అంటే భగవంతుడికి, ప్రజలకు సేవ చేయడం' అని వివరించేవారని గుర్తు చేసుకున్నారు. సత్యసాయి ఛారిటీ చేస్తున్న సేవలను కొనియాడుతూ.. ఈ ఛారిటీ ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందుతోందని తెలిపారు. సత్యసాయి ట్రస్ట్ ద్వారా నెలకొన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వందలాది మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు.

# బాబా బోధనలు మార్గదర్శనం చేశాయి

**పుట్టపర్తి, నవంబర్ 19 :**

సత్యసాయి బాబా బోధనలు నాలో ఎంతో ప్రేరణను ఇచ్చాయని.. ఐదేళ్ల వయస్సులో ఉన్నప్పుడు తన వెంట్రుకలు సత్యసాయిలా ఉన్నాయనే వారని మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తెలిపారు.. తమ మదిలో ఎన్నో ప్రశ్నలకు బాబా దగ్గర సమాధానాలు దొరికాయన్నారు.. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో సచిన్ మాట్లాడారు. బాబా బోధనలు తనను మార్గదర్శనం చేశాయని.. బాబా ఆశీస్సులతో జీవితంలో ఎన్నో సాధించానని చెప్పుకొచ్చారు. ప్రజలను ఎప్పుడు జడ్జ్ చేయొద్దని వారిని అర్థం చేసుకోవాలని బాబా నాతో చెప్పారు. దీని వల్ల చాలా సమస్యలు తొలగిపోతాయన్నారని గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ నాటి రోజులను సచిన్ గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ ఆడుతున్నప్పుడు తాను ఎంతో భావోద్వేగంగా ఉండేవాడినన్నారు. ఈ



మ్యాచ్ ఆడేటప్పుడు బెంగళూరులో ఉన్నామని.. ఆ సమయంలో సత్య సాయిబాబా తన ఫోన్ చేసినట్లు సచిన్ గుర్తు చేసుకున్నారు. తను ఓ పుస్తకం సైతం పంపినట్లు చెప్పారు. ఆ పుస్తకం తనకు సానుకూల దృక్పథాన్ని, స్ఫూర్తిని ఇచ్చిందని.. ఆ ఏడాదిలో ట్రోఫీ కూడా గెలుచుకున్నామన్నారు. అది నాకు గో÷–డలెన్ మూమెంట్ అని సచిన్ చెప్పాడు..

# దైవాంశ శంభూతుడు బాబా

(మొదటి పేజీ (తరువాయి)

1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. ట్రస్ట్‌కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగంగా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. సత్యసాయి సిద్ధాంతాన్ని అందరూ అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన సేవా సిద్ధాంతాలను విశేషంగా అభినందించారు. ప్రపంచం చూసిన ప్రత్యక్ష దైవం, ప్రేమ, సేవలకు ప్రతిరూపం శ్రీ సత్యసాయి బాబా. సత్యసాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి బాబా వ్యక్తిత్వంలో ఒక అసాధారణ ఆకర్షణ ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. నాస్తికులని కూడా ఆధ్యాత్మికత వైపు మళ్లించే శక్తి ఆయనలో ఉందని అన్నారు చంద్రబాబు.. 'మానవ సేవే మాధవ సేవ' అనే బాబా సిద్ధాంతమే ప్రపంచానికి నిజమైన సందేశమని సీఎం అన్నారు. సత్యసాయి బాబా ఒకటో తరగతి నుండి పీహెచ్‌డీ వరకు పూర్తిగా ఉచితంగా విద్య అందించి లక్షల్లో విద్యార్థుల భవిష్యత్తును మలిచారని చంద్రబాబు గుర్తుచేశారు. కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, ఆస్పత్రులు, నీటి ప్రాజెక్టులు, సేవా సంస్థలు ద్వారా వేలాది మందికి ప్రాణాధారం అయ్యారని తెలిపారు. భక్తులపై అపారమైన ప్రేమ చూపిన సత్యసాయి బాబా, వారిని ఎల్లప్పుడూ 'బంగారూ' అని పిలిచేవారని సీఎం గుర్తుచేశారు. అది ఆయన హృదయపూర్వక ప్రేమకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. 'సత్యసాయి సిద్ధాంతం అందరూ అర్థం చేసుకోవాలి' సూచించారు.. ప్రపంచమంతా ప్రేమను పంచారు.. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెబుతారని తెలిపారు.. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారిన గుర్తించారు.. ఏకంగా 102 విద్యాలయాలు నెలకొల్పారు.. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారని.. ఏకంగా 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని తెలిపారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..

# ఇందిరమ్మ పేదల నేత

(మొదటి పేజీ (తరువాయి)

మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

# కేవలం హడావిడి మాత్రమే

## 11 ఏళ్లుగా ప్రజలను మోసం చేస్తున్న బాబు, జగన్
## మీడియా సమావేశంలో వైఎస్ షర్మిల విమర్శలు

**అమరావతి, నవంబర్ 19 :**

ఒప్పందాలు, పెట్టుబడులు అంటూ.. గత 11 ఏళ్లుగా చంద్రబాబు, జగన్ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల ఆరోపించారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2014–19 మధ్య కాలంలో 3 సమ్మిట్‌లు పెట్టి 1,761 ఒప్పందాలు కుదుర్చుకున్నారని, రూ.19 లక్షల కోట్ల పెట్టుబడులు, 30 లక్షల ఉద్యోగాలు వస్తాయని ప్రకటించారని తెలిపారు. 2019–24 మధ్య జగన్ చేసిన 387 ఒప్పందాలతో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారని అన్నారు. రెండు ప్రభుత్వాలు 11 ఏళ్లలో 50 లక్షల ఉద్యోగాలు ఎవరికి ఇచ్చారని ప్రశ్నించారు. విశాఖలో సిఐఐ భాగస్వామ్య సదస్సు–2025లో జరిగిన ఒప్పందాలు, వచ్చే పెట్టుబడులకు సంబంధించి అఫిడవిట్ సమర్పించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రజలకు జరిగే వాస్తవ ప్రయోజనంపై లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కోరారు. 613 ఎంఒయులు, రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.31 లక్షల ఉద్యోగాలు వివరాలు స్టాంప్ పేపర్‌పై రాసి సంతకం చేసి ఇవ్వాలని కోరారు. ఈ మేరకు స్టాంప్




పేపర్‌ను సిఎం చంద్రబాబుకు పంపించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 80 లక్షల మంది రైతులుంటే కేవలం 46 లక్షల మందికే అన్నదాత సుఖీభవ సాయం అందిస్తున్నారని చెప్పారు. మొంథా తుపాను కారణంగా 20 లక్షల ఎకరాల్లో నష్టం జరిగితే కేవలం 4 లక్షలకు కుదించారని చెప్పారు. ఉక్కు పరిశ్రమపై సిఎం చంద్రబాబు మాటలు దారుణ మన్నారు.

# పార్లమెంటకు హాజరు కావాలి

## బెయిల్ కోసం మిథున్‌రెడ్డి పిటీషన్

**విజయవాడ, నవంబర్ 19 :**

మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు హాజరయ్యేందుకు తనకు అనుమతి ఇవ్వాలంటూ ఏపీ మద్యం కుంభకోణం వ్యవహారంలో అరెస్టయిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై బుధవారం ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలంటూ సిట్‌ను ఏసీబీ కోర్టు ఆదేశించింది. ఎంపీ మిథున్ రెడ్డి పిటిషన్‌పై తదుపరి విచారణ నవంబర్ 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం స్కాంలో ఏ4గా ఎంపీ మిథున్ రెడ్డి ఉన్నారు. ఆయన్ని ఈ ఏడాది జులై 19వ తేదీన సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. అంతకుముందు ఆయన్ని దాదాపు 7 గంటల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఆయన్ని అరెస్ట్ చేసి.. రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. నాటి నుంచి ఆయన జైలులోనే ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంతో తన ఓటు హక్కు వినియోగించుకొనేందుకు అనుమతి ఇవ్వాలంటూ కోర్టులో మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. అందుకు షరతులతో కూడిన బెయిల్‌ను ఆయనకు ఏసీబీ కోర్టు మంజూరు చేసింది. అనంతరం రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. ఇక న్యూయార్క్ వెళ్తున్న ఎంపీల ప్రతినిధి బృందంలో ఎంపీ మిథున్ రెడ్డికి కేంద్రం చోటు కల్పించింది. ఈ పర్యటనకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలంటూ



మరోసారి ఏసీబీ కోర్టును ఆయన ఆశ్రయించారు. షరతులతో కూడిన బెయిల్‌ను కోర్టు మంజూరు చేసింది. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 4వ తేదీ వరకు ఆయన న్యూయార్క్‌లో పర్యటించారు. అనంతరం జైలు అధికారుల ఎదుట మిథున్ రెడ్డి లొంగిపోయారు. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. అందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే.

# పిఎం కిసాన్ విడుదల

(మొదటి పేజీ (తరువాయి)

కుటుంబాలకు లబ్ధి చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

# చెవిరెడ్డి ఆస్తుల జప్తు

(మొదటి పేజీ (తరువాయి)

ఎండీ చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న ఆస్తుల జప్తునకు ఆదేశాలు జారీ చేసింది. చెవిరెడ్డి కుటుంబం అక్రమంగా, కమిషన్ల ద్వారా భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు సిట్ గుర్తించింది. రూ.54.87 కోట్లను నల్లధనంగా మార్చినట్లు తేల్చింది. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని పలు ఆస్తుల జప్తునకు ఆదేశించింది. అధికారం అండతో మోసపూరిత భూ లావాదేవీలు భారీగా చేసినట్లు సిట్ నిర్ధరించింది. అవినీతి నిరోధక, నేర చట్టాల సెక్షన్ల ప్రకారం జప్తునకు అనుమతించాలంది. సిట్ విజ్ఞప్తి మేరకు చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తునకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించింది. ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు.

# బాబు కాపీనేత

(మొదటి పేజీ (తరువాయి)

గత ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేసిన ఘటన జగన్ కి దక్కింది.. భూ యజమాని హక్కులు కాపాడుతూ సీసీఆర్సీ కార్డులు తీసుకువచ్చాం.. ఇప్పుడు కౌలు రైతులకు ఈ పథకం వర్తింపజేయలేదు.. రైతుల పట్ల మీకు చిత్తశుద్ధి లేదు.. అన్నీ సంక్షేమ పథకాలు కూడా కౌలు రైతులకు అందించిన ఘనత ఒక్క జగన్ దే.. ఏరుదాటాక తెప్ప తగలేసినట్లుగా వారిని కౌలు రైతులను చంద్రబాబు వదిలేశారని వైసీపీ నేత కన్నబాబు అన్నారు.

# కిడ్నీ వ్యాధుల మూలాలపై ..

(మొదటి పేజీ (తరువాయి)

ప్రకటించారు. శ్రీకాకుళం కిడ్నీ రీసెర్చ్ ప్రాజెక్ట్ పేరుతో ఈ పరిశోధన జరుగుతుందన్నారు. దీని ద్వారా ఒకటి.. రెండేళ్లలో కిడ్నీ వ్యాధుల బారినపడే వారిని గుర్తించి, ముందుగానే చికిత్స అందించేందుకు వీలుంటుందన్నారు. కిడ్నీ వ్యాధుల మూలాలు కనుగొనడం ద్వారా ఉద్దానం ప్రాంతంలో అవసరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని మంత్రి వివరించారు. అతి త్వరలోనే పరిశోధన ప్రారంభమవుతుందని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, సీనియర్ నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రవిరాజ్ మార్గదర్శకంలో ఆంధ్ర వైద్య కళాశాల ద్వారా నెఫ్రాలజీ హెచ్‌ఓడి ప్రొఫెసర్ ప్రసాద్ పంపిన ప్రతిపాదనలు పరిగణనలోనికి తీసుకుని పరిశోధనకు ఐసీఎంఆర్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉద్దానంలో శాస్త్రీయ విధానంలో ర్యాండమ్‌గా తొలి విడతలో 5,500 మందిని ఎంపికచేసి వారికి రక్త, మూత్ర పరీక్షలు చేస్తారు. మూత్ర నమూనాలను ఆధునిక బయోమార్కర్స్ విధానంలో పరీక్షిస్తారు.

## 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో

# అల్ప పీడనం

## భారత వాతావరణ కేంద్రం వెల్లడి

**అమరావతి, నవంబర్ 19 :**

నైరుతి బంగాళాఖాతం, పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకూ విస్తరించి ఉందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెల 22న ఆగేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, అనంతరం అది పశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ తదుపరి 48 గంటల్లో మరింత బలపడే అవకాశముందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. అదే విధంగా కొమోరిన్ పరిసర ప్రాంతాలపై మంగళవారం ఏర్పడిన అల్పపీడనం బుధవారం ఉదయానికి లక్షద్వీప్ దీవులకు సరిహద్దు, మాల్దీవుల ప్రాంతాలకు విస్తరించిందని తెలిపింది. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించిందని పేర్కొంది. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ–వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతుందని వెల్లడించింది. వీటి ప్రభావంతో గురువారం ఉత్తర కోస్తా, యానాంలో పొడి వాతావరణం, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.


## హిడ్మాను చంపి

# ఎన్‌కౌంటర్ అంటారా

## మావోఇస్టులపై దాడులను ఆపాలి

## సిపిఐ నేత కూనంనేని సాంబశివరావ్

**హైదరాబాద్, నవంబర్ 19 :**



మావోయిస్టు అగ్ర నేత హిడ్మాను చంపి.. దాన్ని ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరిస్తున్నారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ.. మావోయిస్టుల ఎన్‌కౌంటర్ల అంశంపై చర్చించేందుకు గురువారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిడ్మా కోరితే ఆశ్రయం ఇచ్చే వాళ్లమని అన్నారు. అతన్ని తానే డీజీపీకి సరెండర్ చేయించేవాడిని అని పేర్కొన్నారు. హిడ్మాను చంపి ఎన్‌కౌంటర్ అని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి సమస్యలు తెలుసుకోవాలని కూనంనేని సూచించారు. ఇలా చంపడం సరికాదని.. అరెస్టు చేసి చట్టం ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు ఆదేశించాలని అన్నారు. దేవ్‌జీ కూడా పోలీసుల చెరలో ఉన్నట్లు తెలుస్తోందని.. అసలు పోలీసుల చెరలో ఎంతమంది ఉన్నారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 2026 మార్చి నాటికి మావోయిజం లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇదేమైనా యుద్ధమా అని ఆయన ప్రశ్నించారు. దండకారణ్యంలో విలువైన ఖనిజ సంపద కోసమే ప్రభుత్వం మావోయిస్టులను హతమారుస్తుందని ఆరోపించారు. ఏకపక్ష కాల్పులను కూడా బండి సంజయ్ ఎన్‌కౌంటర్‌గా చెప్పడం దారుణమని మండిపడ్డారు. హింసను వీడి, శాంతియుత పరిష్కారాల దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని సూచించారు.

### పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ కార్యక్రమం

# రైతు సేవా కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం

**ఆత్మకూరు, నవంబర్ 19:**
ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు-1 రైతు సేవా కేంద్రం, మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా 2025-26 సంవత్సరానికి సంబంధించి రెండవ విడత రైతులకు ఆర్థిక సహాయం విడుదల ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలంలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 7074 మంది రైతులకు రూ. 1.41 కోట్లు రూపాయలు మరియు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 7281 మంది రైతులకు రు.3.64 కోట్ల రూపాయలు మంజూరయింది. ఈ సందర్భంగా రైతు సోదరులందరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆనందంతో ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జి.శ్రీనివాసులు, తెలుగు యువత అధ్యక్షుడు అంకె ఆనంద్ ,సిద్దరాంపురం శశాంక్ ,టి.బాబా ,యం.ఆదెప్ప ,అక్కులన్న , తిక్కస్వామి, గ్రామ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టిడిపి కార్యకర్తలు

## సుస్థిర అభివృద్ధిపై శిక్షణ

**ఆత్మకూరు, నవంబర్ 19:**
ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రత పచ్చదనం కలిగిన గ్రామాలను ఏ విధంగా తయారు చేసుకోవాలి, పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడుకోవాలి అనే విషయాల గురించి ఎంపీడీవో లక్ష్మీ నరసింహ వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, మన చుట్టూ ఉన్న ప్రాంతాలను పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం, గ్రామాలలో పరిశుభ్రత కాపాడడానికి ప్రజలను భాగస్వాములు చేసి వారి సహకారం తీసుకోవడం గురించి వివరించారు. అపరిశుభ్రత వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడతారని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించడానికి చర్యలు తీసుకుని వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని, గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని వీడియోల ద్వారా ప్రసంగాల ద్వారా వివరించి అవగాహన కల్పించారు. చెట్లను కొట్టకూడదని వీలైని మొక్కలను వారి వారి ఇళ్ల పరిసరాల్లో నాటాలన్నారు. మొక్కలను పెంచడం వల్ల మన ఆరోగ్యాలు, పర్యావరణం బాగుంటాయని స్వచ్ఛమైన గాలి లభించడానికి వర్షాలు బాగా కురవడానికి ఎన్నో రకాలుగా ఈ చెట్లు ఉపయోగపడతాయన్నారు. మన గ్రామాలను పచ్చదనం గలిగిన గ్రామాలుగా తయారు చేసుకోవాలని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ లక్ష్మీనరసింహ, వెలుగు ఏపీఎం పద్మావతి, ఏవో నాగకృష్ణయ్య, డిప్యూటీ ఎంపీడీవో సాదిక్ వలి, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శులు మహబూబ్ బాషా, మల్లేష్ తదితరులు మండల పరిధిలోని మండల సమాఖ్య సభ్యులు, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, మండల పరిషత్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ 108వ జయంతి, ఝూన్సీ లక్ష్మిబాయి 197వ జయంతి వేడుకలు

**గుత్తి, నవంబర్ 19:**
పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం దివంతగ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 108 వ జయంతి, వీరనారి ఝూన్సీ లక్ష్మిబాయి 197వ జయంతిని పెన్షనర్స్ అసోషియేషన్ కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పెన్షనర్స్ అసోసియేట్ స్వర్ణాంబ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ , వీరనారి ఝూన్సీ లక్ష్మీబాయి చిత్రపటాలకు కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, పెన్షనర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ షైక్షావలి మాట్లాడుతూ 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదట భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఝూన్సీ లక్ష్మీబాయి ప్రముఖ పాత్ర పోషించారన్నారు. భారతదేశం "జోన్ ఆఫ్ ఆర్క్"గా ఆమె భారత దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఇందిర 1966 నుండి 1977 వరకు వరుసగా మూడు సార్లు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పని చేశారన్నారు. నెహ్రూ 1964లో మరణించిన తరువాత రాజ్యసభకు ఎన్నికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ వైస్ ప్రెసిడెంట్ షైక్షా వలి , కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ మహిళా నేతల జయంతి వేడుకలు నిర్వహిస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు

## పంచ ముఖ అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి నవంబర్ 19:**
ప్రముఖ చారిత్రాత్మక ఆలయమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీకమాసం ఉత్సవాలలో భాగంగా 29వ రోజున బుధవారం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి పంచ ముఖ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి క్షీరాభిషేకం, అభిషేకాలు గావించిన అనంతరం స్వామి వారికి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని పంచ ముఖ అలంకరణలో విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.


పంచ ముఖ అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి
సుందర పుష్పాలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

# అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం చెక్కు అందజేత

### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ..

**తాడిపత్రి నవంబర్ 19:**
పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో బుధవారం అన్నదాత సుఖీభవ - ప్రధానమంత్రి కిసాన్ పథకం రెండో విడత కార్యక్రమాన్ని శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు రైతుల అకౌంట్లలో 7 వేల రూపాయలు జమ కానున్నాయని తెలిపారు. అన్నదాత సుఖీభవలో 5వేలు, పీఎం కిసాన్ 2వేలు కలిపి మొత్తం 7వేల రూపాయలు ఈ రోజున రైతుల అకౌంట్లో పడుతుందని తెలిపారు. ఇదివరకే మొదటి విడత లో 7వేలు పడిందని,ఇక మిగిలిన 6వేలు అమౌంట్ డిసెంబర్ నుంచి మార్చి మధ్యలో రైతుల


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి


అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం చెక్కు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

అకౌంట్లోకి వేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్క రైతు కూడా ఆర్.ఎస్.కె కి వెళ్లి ఫార్మర్ ఐడి తయారు చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. ఫార్మర్ ఐడి లేకుంటే తదుపరి విడత అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం రాదన్నారు. తప్పనిసరిగా ఫార్మర్ ఐడి చేయించు కోవాల్సిందిగా రైతులకు సూచించారు. మొక్కజొన్న, పత్తి కొనుగోలు కేంద్రాలను త్వరలో ప్రారంభిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. చాగల్లు రిజర్వాయర్ నుండి బ్రాహ్మణపల్లి మీదుగా పెన్నా నదిలోకి వాటర్ కెనాల్ ప్రాజెక్టు రెడీ చేయడం జరుగుతుందని, వీటివల్ల ఎంతో మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. అనంతరం రైతులతో కలసి అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం చెక్కుని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రవి, మండల వ్యవసాయ అధికారులు ఆంజనేయులు, మహిత కిరణ్, మహబూబ్ బాషా, రైతులు పాల్గొన్నారు

# వైకాపా కోటి సంతకాల సేకరణకు అనూహ్య స్పందన

**గుత్తి, నవంబర్ 19:**
కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న వైద్య కళాశాల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైకాపా ఆధ్వర్యంలో బుధవారం గుత్తి పట్టణంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుండి అనుహితమైన స్పందన లభించిందని వైకాపా గుత్తి పట్టణ కమిటీ కన్వీనర్ కే. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. వైకాపా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గుత్తిలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైకాపా నాయకులు మధుసూదన్ రెడ్డి గంగరాజు సీనియర్ నాయకులు హుస్సేన్ పేరా, కాజా మైనుద్దీన్, గోవర్ధన్ రెడ్డి సివి రంగారెడ్డి మహిళా విభాగం జిల్లా నాయకురాలు రాధా యాదవ్


కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు


కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు

ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూరు బి వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మితో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినటువంటి ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రతిపక్షాలపై కేసులు నమోదు చేయడమే పనిగా పెట్టుకున్నారు అన్నారు. రాష్ట్రంలో అత్యున్నతమైన వైద్య విద్యను ప్రైవేటీకరించడానికి ప్రభుత్వం పూనుకోవటం శోచనీయమన్నారు. ప్రభుత్వ చర్యను వ్యతిరేకిస్తూ వైకాపా ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుండి అనుహితమైన స్పందన లభిస్తుందని నాయకుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కుష్టువ్యాధి నిర్మూలనపై ఇంటింటి సర్వే

### డీపీఎంఓ రామచంద్ర..

**యాడికి, నవంబర్ 19 :**
తాడిపత్రి రూరల్ పరిధిలోని గ్రామాలతో పాటు చిక్కులూరు గ్రామం పిహెచ్ పరిధి గ్రామాలలో బుధవారం డిపి ఎంఓ రామచంద్ర వైద్య సిబ్బంది కుష్టు వ్యాధి నిర్మూలలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. వైద్య సిబ్బంది నిర్వహించిన సర్వేలో అనుమానం ఉన్న వ్యక్తులకు పరీక్షించారు
ఎల్సిడిఎస్ సర్వే వెరిఫికేషన్ చుక్కలూరు, పి హెచ్ సి, చుక్కలూరు గ్రామం లో జరిగినది, ఈ కార్యక్రమం లో డిపిఎంఓ రామచంద్ర వివరిస్తూ రాగి రంగు మచ్చలు, మరియు స్పర్శ లేని మచ్చలు వున్న వారిని పరిశీలించి మందులు ఇస్తామని తెలిపారు ఆశాల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈ ఓ లక్షుమన్న, సూపర్వైజర్లు నారాయణ,


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

హేమలత, ఆరోగ్య కార్యకర్తలు, నారాయణస్వామి, విజయలక్ష్మి, ఆశా


చుక్కులూరు పిహెచ్సి పరిధిలోని గ్రామాలలో కుష్టువ్యాధి నిర్మూలనపై ఇంటింటి సర్వే నిర్వహించి ప్రచారం చేస్తున్న డి పి ఎం ఓ రామచంద్ర, సిబ్బంది

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**గుత్తి, నవంబర్ 19:**
విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ నెలలో జరగనున్న సభల పోస్టర్లను బుధవారం గుత్తిలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవిష్కరించారు.ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 12,13,14 తిరుపతిలో జరగనున్న సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ యాదవ్ మాట్లాడుతూ 25వ రాష్ట్ర మహాసభలో ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం విద్య ప్రైవేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలు నిర్వహించుకోవడం కోసం మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. మహాసభ అనంతరం రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రోజురోజుకు రాష్ట్ర ప్రభుత్వం నాశనం చేస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా రాష్ట్రంలో 6400 కోట్ల రూపాయలు ఫీజ్ రియంబర్స్మెంట్ సాధన, సంక్షేమ హాస్టల్స్ జిల్లాలో రోజు రోజుకు దీనమైన స్థితిలో ఉన్నాయన్నారు. బీసీ,ఎస్టీ, ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, తాగడానికి మంచినీరు, టాయిలెట్ సదుపాయం, ఇతర మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మహాసభల సందర్భంగా ప్రతి విద్యార్థికి నెలకు 3000 రూపాయలు మెస్ బిల్లలు ఇవ్వాలని, జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సమయంలో భోజనం చేయడానికి అవసరమైన భోజనశాల, మంచినీరు ఇతర మౌలిక వసతులు లేక తీవ్రమైన ఇబ్బందులు



మహాసభల వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పిడి, పి ఈ టి పోస్టులు భర్తీ చేయాలి అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయం పాత పద్ధతిలోనే కొనసాగించాలని, గుత్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా ఉన్న మహిళ హాస్టల్‌కు అదనపు గదులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని, పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభించాలన్నారు. ఈ సభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు.


వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు

## వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలు జయప్రదం చేయండి

**గుత్తి, నవంబర్ 19:**
వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 30న గుత్తి పట్టణంలోని బీసీ కాలనీలో మండల మహాసభలు నిర్వహించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, మండల కార్యదర్శి. ఎం మల్లేష్, అధ్యక్షుడు చందు తెలిపారు. బుధవారం గుత్తి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సభల్లో చర్చిస్తారన్నారు. గుత్తి మండలంలోని బేతాపల్లిలో సోలార్ ప్రాజెక్టు, ఉపాధి హామీ పథకంపై చర్చిస్తామని తెలిపారు గుత్తి మండలంలోని వ్యవసాయ కూలీలు పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు


చిన్న పెద్దన్న భౌతికకాయానికి నివాళు లర్పిస్తున్న వెంకట శివుడు యాదవ్

## టిడిపి సీనియర్ నాయకులు చిన్న పెద్దన్న మృతి

**గుత్తి, నవంబర్ 19:**
గుత్తి మండలం సురసింగనపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిన్న పెద్దన్న బుధవారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా అధ్యక్షులు కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపి , కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని వెంకట శివుడు యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండలం టిడిపి నాయకులు సుధాకర్ నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎంపీడీవో వీరరాజుకు వినతి పత్రం ఇస్తున్న జగనన్న కాలనీవాసులు

## జగనన్న కాలనీలో విద్యుత్ దీపాలు వేయండి

### ఎంపీడీవో వీరరాజుకు కాలనీవాసుల వినతిపత్రం..

**యాడికి, నవంబర్ 19 :**
యాడికి మండల కేంద్రంలోని చందన రోడ్డులో జగనన్న లేఔట్ లో విద్యుత్ దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు తెలిపారు. రాత్రి సమయంలో విషపురుగులు తిరుగుతున్నాయని పంచాయితీ కార్యాలయంలో నాలుగు సార్లు తెలిపినా స్పందించలేదని బుధవారం ఎంపీడీవో వీరరాజుకు కాలనీవాసులు వినతిపత్రం సమర్పించారు. కాలనీలో విద్యుత్ దీపాలు వెయ్యాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిత్యసురభి అన్నదానం

**అనంతపురం రూరల్, నవంబర్ 19 :**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ నిర్మలమురళి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు బుధవారం అన్నదానం చేశారు. టస్ట్ సభ్యులు కల్లమడి రవీంద్రనాథ్ , శ్రీమతి రమాదేవిదంపతుల పెళ్లి రోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న పేద ప్రజల ఆకలి తీర్చడం మరింత సంతోషంగా ఉందన్నారు. అవసరంలో, ఆపదలో ఉన్నవారికి విలున్న ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని కోరారు. 200 మందికిపైగా అన్నదానం చేశామన్నారు. దాతల సహకారం ట్రస్ట్‌కు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబులపతి, కిష్టప్ప, నబిరసూల్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.


ఆసుపత్రి వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం


వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఎంజీ రెడ్డి

## జగన్‌ను కలిసిన ఎంజీ రెడ్డి

**తనకల్లు, నవంబర్ 19:**
మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మండలానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఎంజీ రెడ్డి బుధవారం తాడేపల్లిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేశారు. కదిరి నియోజక వర్గం లో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయనకు వైఎస్ జగన్ సూచించారు. కార్యక్రమంలో కదిరి నియోజక వర్గ సమన్వయ కర్త బీఎస్ మక్బూల్ ఆహమ్మద్ పాల్గొన్నారు.

## అమ్మాజీ ఆలయం ప్రహరీ, రాజగోపురం నిర్మాణానికి 4.50 లక్షల విరాళం

**రొళ్ల, నవంబర్ 19 :**
మండల పరిధిలోని జరిగేపల్లి గ్రామం లో వెలసిన అమ్మాజీ ఆలయం చుట్టూప్రహరీ, రాజగోపురం నిర్మాణానికి గుడిబండ మండలం మందలపల్లి గ్రామానికి చెందిన భక్తులు రూ.4,50,000 నగదు రూపంలో ఆలయ ధర్మ ప్రచార సేవ పరిషత్ ట్రస్ట్ సభ్యులకు అందజేశారు.


ఆలయ ధర్మకర్తకు విరాళం అందిస్తున్న దాతలు

## నేడు గుడిబండ చింతఫలసాయం వేలం

**పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్. .**

**గుడిబండ, నవంబర్ 19:**
గుడిబండ మేజర్ పంచాయతీలోని చింతఫల సాయం బహిరంగ వేలం పాట గురువారం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్ పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ కరుణాకర్, ఈ. ఓ. ఆర్ డి నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన చింత ఫల సాయాన్ని బహిరంగ వేలం



వేయనున్నట్లు మేజర్ పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్ పేర్కొన్నారు. అందుకుగాను ఆసక్తి గలవారు రూ. 2000 డిపాజిట్ కట్టి వేలం పాటలో పాల్గొనాలన్నారు.

## అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులు విడుదల

**మండల వ్యవసాయ అధికారి మంజునాథ్. .**

**అమరాపురం, నవంబర్ 19:**
ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండవ విడత నిధులు విడుదల చేసింది.అమరాపురం మండలానికి పీఎం కిసాన్‌కి సంబంధించి 8373 మంది రైతులకుగాను కోటి 67 లక్షలు అలాగే అన్నదాత సుఖీభవకు



సంబంధించి 9250 మంది రైతులకుగాను నాలుగు కోట్ల 63 లక్షల రూపాయలు మొత్తం కలిపి 6 కోట్ల 30 లక్షలు మంజూరు అయినట్లు మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ పేర్కొన్నారు.. బుధవారం ప్రతి రైతు కూడా రూ.7,000 పడడం జరుగుతుంది. అన్నదాత సుఖీభవకు సంబంధించి రూ. 5000 పిఎం కిసాన్ కు సంబంధించి రూ.2000 మొత్తం రూ 7000 రూపాయలు రైతుల ఖాతాలకు జమాయితాయని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలియజేశారు.

## అన్నదాత సుఖీభవ, పీ.ఎం కిసాన్ నిధులు విడుదల పట్ల హర్షం

**సహకార సంఘం అధ్యక్షులు గణేష్..**
**డైరెక్టర్ దాదా పీర్..**

**అమరాపురం, నవంబర్ 19:**



.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో రైతుల ఖాతాలో రూ.7000 జమ చేయడంపై వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్, డైరెక్టర్ దాదా పీర్, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నగదును జమ చేయడం ఎంతో ఆనందం కలిగిందని రైతులు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్ డైరెక్టర్ దాదా పీర్ కృతజ్ఞతలు తెలిపారు.



# అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రెండో విడత నిధులు విడుదల

### అగళి మండలానికి అన్నదాత సుఖభవ కింద రూ.2.87 కోట్లు .. పీఎం కిసాన్ కింద రూ. 89 లక్షలు .. మండల వ్యవసాయ అధికారి నాగరాజు..

**అగళి, నవంబర్ 19 :**
రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న రైతు సంక్షేమ పథకాలైన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు అర్హులైన రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ కానున్నాయని అగళి మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంఅన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడతగా ఒక్కో రైతుకు రూ.5000, కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ పథకం కింద రూ.2000 చొప్పున మొత్తం రూ. 7000 రైతుల ఖాతాల్లో


పాల్గొన్న టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

జమ చేస్తాయని తెలిపారు. మడకశిర నియోజకవర్గ స్థాయి కార్యక్రమం గుడిబండ మండలంలోని దేవరహట్టి గ్రామంలో జరిగిందన్నారు. అందులో అగళి మండలం నుంచి జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి,సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అగళి మండలంలో అన్నదాత సుఖీభవ పథకం కింద 5,747 మంది రైతులకు 2 కోట్ల 87 లక్షలు, పీఎం కిసాన్ పథకం కింద 4,426 మంది రైతులకు 89 లక్షలు నిధులు జమ కానున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు నగదు జమ అవుతుందన్నారు. ఒకవేళ ఏవైనా సాంకేతిక సమస్యల వల్ల నగదు పడకపోయినట్లయితే రైతులు వారికి సంబంధించిన రైతు సేవ కేంద్ర సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. నగదు పడకపోవడానికి గల కారణాలను వాటిని ఏ విధంగా సరి చేసుకోవాలో వివరంగా రైతులకు తెలియజేస్తామని వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# వైకాపా కోటి సంతకాల సేకరణ

**తనకల్లు, నవంబర్ 19:**
తనకల్లు మండల పరిధిలోని తవలం గ్రామం గందోడివారి పల్లి గ్రామంలో సమన్వయ కర్త మక్బుల్ బాష ఆదేశాల మేరకు తనకల్లు మండల వైఎస్ఆర్పిపి కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ దుర్మార్గమని ఆయన తెలిపారు. ప్రైవేటీకరణకు ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నారన్నారు. ప్రజల నుండి ప్రజా స్పందన రోజు అంతకంతకూ ఆదరణ పెరుగుతొందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించి ప్రైవేటీకరణ నిలిపివేయాలని లేనిపక్షంలో ప్రజా ఉద్యమం లో కొట్టుకుపోతారని గ్రహించాలి విద్యను వ్యాపారం చేయడం మానుకోవాలి పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని సంకల్పంతో మహా ఉద్యమానికి అడుగులు వేస్తున్న జగన్మోహన్ రెడ్డి ఆయన బాటలో నడవడం పేదల గురించి ఆలోచించడం గొప్ప విషయంగా భావిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, దొరస్వామి, సర్పంచ్ శ్రీనివాసులు ,ఎంపీటీసీ రమణ ,హెూమ్ శ్రీనివాసులు, రెడ్డప్పరెడ్డి, యర్రపరెడ్డి ,రఘునాథ్ రెడ్డి, %వఇ% ఎంపీటీసీ


పాల్గొన్న టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు

ఆది ,వెంకటరమణ, రాజశేఖర్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,ఉదయ భాస్కర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, విజయ్ శేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి ,రామ్ రెడ్డి, మధు, రవి ,బి శ్రీనివాసులు, ఈశ్వరయ్య, కొండయ్య, ముబారక్, ఏ శ్రీనివాసులు, వలి సాబ్ ,హనుమంతు, రామాంజులు, రవి, మౌల ,వెంకటరమణ, నరసింహులు ,విశ్వనాథ్, హరి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లడుగుంట ఆంజనేయస్వామి, భక్తరహళ్లి లక్ష్మీనరసింహస్వామి

# బ్రహ్మరథోత్సవం ప్రచార రథం ప్రారంభం

**అగళి, నవంబర్ 19 :**
జిల్లేడుగుంట భక్తరపల్లి బ్రహ్మరథోత్సవం ఆహ్వాన పత్రిక ప్రచార రథాన్ని టీటీడీపాలక మండలి సభ్యులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి బుధవారం ప్రారంభించారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం జిల్లడగుంట భక్తరపల్లి గ్రామంలో


ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న దృశ్యం


ప్రచార రథానికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ.

జరుగు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మ రథోత్సవ కార్యక్రమం ఈనెల 30వ తేదీ నుండి డిసెంబర్ 8 వరకు జరగనుంది. ఈ కార్యక్రమాల ఆహ్వాన పత్రికను పంపిణీ చేస్తూ ప్రచారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, సింగిల్ విండో అధ్యక్షులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సత్తాచాటిన ముదిగుబ్బ మండలం క్రీడాకారులు

### రాష్ట్ర స్థాయి ఖోఖోకు సునీల్, ప్రవల్లిక ఎంపిక..

**ముదిగుబ్బ, నవంబర్ 18:**
ఉమ్మడి అనంతపురం జిల్లా క్రీడా రంగంలో ముదిగుబ్బ మండల విద్యార్థుల ప్రతిభ మరోసారి సత్తాచాటారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17 ఖోఖో జిల్లా స్థాయి పోటీల్లో పీవీఎస్ పాఠశాల విద్యార్థి సునీల్, కొడవండ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్.ప్రవల్లిక ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ముదిగుబ్బ మండలంలో హర్షాతిరేకాలను రేపింది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో తీవ్రమైన పోటీని ఛేదిస్తూ ఇద్దరూ తమదైన శైలి, వేగం, చురుకుదనం, పట్టుదలతో వెలుగొందారు. రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ ఎంపికల్లో సునీల్ తన వ్యూహాత్మక ఆటతీరుతో, ప్రవల్లిక స్ఫూర్తి, కసితో చేసిన ప్రదర్శనతో ఎంపిక కమిటీని ఆకట్టుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇద్దరి ప్రతిభ చూసి రాష్ట్ర స్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తారనే నమ్మకం క్రీడా వర్గాల్లో వ్యక్తమవుతోంది.

***పాఠశాలకు గర్వకారణం..***
***రాష్ట్ర స్థాయిలోనూ మెరవాలి..***

సునీల్ రాష్ట్రస్థాయి ఎంపికతో పీవీఎస్ పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాల చైర్మన్ వెంగమనాయుడు మాట్లాడుతూ "సునీల్


పీవీఎస్ విద్యార్థి సునీల్‌ను అభినందిస్తున్న అధ్యాపక బృందం


ప్రవల్లికను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చదువులోనూ, క్రీడల్లోనూ సమానంగా ప్రతిభ చూపుతూ సహచరులకు ఆదర్శం అవుతున్నాడు. అతని క్రమశిక్షణ, పట్టుదల ప్రశంసనీయం. రాష్ట్ర స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచే సామర్థ్యం అతనికి ఉంది" అని అన్నారు. ప్రిన్సిపాల్ మనీషా, ప్రధానోపాధ్యాయురాలు శోభ, వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోతి యాదవ్ తదితరులు అతనిని అభినందించారు.

ప్రవల్లిక ప్రదర్శన ఆకట్టుకుంది

మరోవైపు, కొడవండ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థిని ప్రవల్లిక రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక కావడంతో ముదిగుబ్బ మండలంలో ఆనందం వ్యక్తమవుతోంది. మండల విద్యాశాఖ అధికారి రమణప్ప, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రాశినేని రామానాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు శాంతలింగం, ఉపాధ్యాయుల బృందం ప్రవల్లికను అభినందిస్తూ, "పట్టుదలతో సాధన చేస్తే జాతీయస్థాయిలోనూ రాణించగల సామర్థ్యం ఉంది అని పేర్కొన్నారు. పాఠశాల కమిటీ, గ్రామస్తులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రవల్లిక విషయాన్ని ఘనంగా సెలబ్రేట్ చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. స్థానిక క్రీడా వర్గాలు ప్రవల్లిక ప్రతిభ భవిష్యత్‌లో జిల్లాకు, రాష్ట్రానికి కీర్తి తీసుకురాగలదని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలువాలని పాఠశాలలు, తల్లిదండ్రులు, రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపికైన సునీల్ ప్రవల్లికలకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## డిసెంబర్ 13,14న జిల్లా స్థాయి మెగా వాలీబాల్ పోటీలు

**అగళి, నవంబర్ 19 :**
అగళిలో డిసెంబర్ 13,14 తేదీల్లోజిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కరియన్న, యశ్వంత్, మంజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం శ్రీ సత్య సాయి జిల్లా స్థాయి వాలీబాల్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు డిసెంబర్ 13,14 తేదీల్లో నిర్వహిస్తామని, ఇందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ. 33,333 రెండవ బహుమతిగా రూ.22,222 మూడవ బహుమతిగా రూ.11,111 నాలుగవ బహుమతి 5,555 అందించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే వారు ఏ టీం అయినా ఆ టీంలోని క్రీడాకారులు ఒకే మండలానికి చెందినవారై ఉండాలి, అదేవిధంగా ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలన్నారు. ఈ టోర్నమెంట్ లో ఆసక్తి గల క్రీడాకారులు డిసెంబర్ 5 లోపు జట్ల వివరాలను నమోదు చేసుకోవాలని,ఉమ్మడి అనంతపురం జిల్లా క్రీడాకారులకు మాత్రమే వాలీబాల్ పోటీలో పాల్గొనడానికి అవకాశం ఉందన్నారు. కరియన్న 9440366050, యశ్వంత్ 868559036, మంజు 7799664868 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.


వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహకులు యశ్వంత్ మంజు కరియన్న

## శ్రీ గణేశ హరిహర దేవాలయంలో కార్తీక ఆమావాస్య వైభవం

### దీపాల వెలుగులో దేవాలయ ప్రాంగణం ..

**ముదిగుబ్బ, నవంబర్ 19:**
కార్తీక మాసం అమావాస్య సందర్భంగా ముదిగుబ్బ శ్రీ గణేశ-హరిహర దేవాలయ ప్రాంగణం బుధవారం సాయంత్రం భక్తి తరంగాలతో కళకళలాడింది. సాయంత్రం నుంచి రాత్రి వరకు జరిగిన దీప ఉద్యాపనలతో దేవాలయం అందంగా మెరిసిపోయింది. షోడష సోమవారం వ్రతం ఉద్యాపనలు, కార్తీక దీపారాధనలు వైభవంగా నిర్వహించగా, పాల్గొన్న మహిళలు ఘనంగా శివపార్వతులు, మహాలక్ష్మి పూజలు చేశారు. మహిళలు శివుని ఆకారంలో దీపాలను వెలిగించి భజనలు చేస్తూ, భక్తి గీతాలు పాడుతూ పరిసరాలను ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. భక్తులంతా దీపాలతో దేవాలయ ప్రాంగణాన్ని కాంతుల హారంగా మలిచారు.

అంతకుమునుపు ఉదయం పితృతోరణాలు కూడా సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రాంతీయ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాల్లో సునీత లక్ష్మి, శ్రీవల్లి, వాసవి, మాధవి, శశికళ, హారిక, జయలక్ష్మి, జ్యోతి, పద్మావతమ్మ, ప్రవల్లిక, రాధా, సువర్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తుల శ్రద్ధ, మహిళల భక్తి భావనతో దేవాలయ వాతావరణం ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయింది. మహిళలు భక్తి ఘోషలు దీపారాధన దేవిప్రభ, శివపార్వతి పూజల పవిత్రత కలిసి దేవాలయాన్ని భక్తి రసంతో నింపేశాయి. కార్తీక మాస మహిమాన్వితాన్ని ప్రతిబింబించే ఈ వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి ఇది అక్షరాల ఆధ్యాత్మిక ఆనంద ఉత్సవంగా నిలిచింది.


కార్తీకదీపాలు వెలిగిస్తున్న మహిళలు


కార్తీకదీపం వెలిగిస్తూ భక్తి గీతాలు ఆలపిస్తున్న మహిళలు

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ..

**గుడిబండ, నవంబర్ 19 :**
రైతు సంక్షేమమే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమని మడకశిర ఎమ్మెల్యే ఏం ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు పేర్కొన్నారు.మండల పరిధిలోని దేవర హట్టి గ్రామంలో బుధవారం ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకంలో నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో వ్యవసాయ అధికారులు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్ర ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి పనులు సైతం చేస్తుందన్నారు అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలను అమలు చేయడం జరిగిందన్నారు అందులో భాగంగానే రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకంలో భాగంగా సంవత్సరానికి 20000 వేల రూపాయలు చొప్పున అందిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో రెండవ విడత కింద ఇప్పటికే ఇప్పటికే 14 వేల రూపాయలను అందించడం జరిగిందన్నారు. మడకశిర ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే దిశగా నియోజకవర్గంలోని చెరువులకు హంద్రీనీవా సుజల స్రవంతి పథకంలో కృష్ణ జలాలను తీసుకుని వస్తామన్నారు. అలాగే అమరాపురం మండలంలో ఒక్క రైతుల కోసం ప్రాసెసింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కార నిమిత్తం మడకశిరను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి డాక్టర్ డి శ్రీనివాసమూర్తి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి డి శ్రీనాథ్ జిల్లా వీరశైవ లింగాయత సాధికార అధ్యక్షుడు దుర్గేష్ రాష్ట్ర వక్కలిగా కుంచటిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర కుంచిటిగా వక్కలిగ సాధికార అధ్యక్షుడు పాండురంగప్ప, మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్, నాయకులు శశిధర్ ,జయరాం, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు


నిధులు విడుదల చేస్తున్న దృశ్యం

# ఎస్టీయూ మండల నూతన కమిటీ ఎన్నిక

**పెద్దకడబూరు, నవంబర్ 19 :**
పెద్దకడబూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల (మెయిన్) నందు బుధవారం ఎస్టీయూ వార్షిక కౌన్సిల్ సమావేశం రాజశేఖర్ అధ్యతన జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్టీయూ మండల అధ్యక్షులుగా టి. నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా కె. ఈరేష్ రాజు, ఆర్థిక కార్యదర్శిగా ఏ. రామకృష్ణ, మహిళా కన్వీనర్ గా జి. అనిత, సీపీఎస్ కన్వీనర్ గా పి. ఈరన్న, గౌరవ అధ్యక్షులుగా ఎం. బీరప్ప లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బి. వెంకటేశ్వర్లు, కె. రాజశేఖర్, వి. వి.నారాయణ రావు, ఎస్. వీరేష్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, డి. దామోదర్, పి. రంజాన్, హెచ్. సునీత, కార్యదర్శులుగా కె. దరగయ్య, జె. తిరుమలేష్, బి. లక్ష్మీనారాయణ నాయక్, స్వర్ణలతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, సీపీఎస్ రద్దు చేయాలని, బోధనకు అడ్డంకిగా ఉన్న బోధనేతర పనులను తొలగించాలన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, పీఆర్సీ కమీషన్ వెంటనే నియమించాలని, మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని, పెండింగ్ బకాయిలన్నిటినీ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.



నూతనంగా ఎన్నికైన ఎస్టీయూ మండల కమిటీ సభ్యులు

# సబ్ కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న వీఆర్వో

**పెద్దకడబూరు, నవంబర్ 19 :**
ఆదోని సబ్ కలెక్టర్ ఆదేశాలను పెద్దకడబూరు మండల పరిధిలోని ముచ్చిగిరి వీఆర్వో ఆదెప్ప బేఖాతరు చేయిస్తున్నారని పాడేగల్ దస్తగిరి ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముచ్చిగిరి గ్రామంలో పాడేగల్ చిన్నన్న సర్వేనంబర్ 67లో 2.5 సెంట్ల స్థలాన్ని ఈడిగ లేపాక్షప్ప నుంచి కొనుగోలు చేశారని, ఆయన అగ్రిమెంట్ కూడా రాసి యిచ్చినట్లు తెలిపారు. దీన్ని పాడేగల్ చిన్నన్న తన కుమారుడు పాడేగల్ దస్తగిరికి రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం నుంచి 2022 డిసెంబర్ 28న తేదీన పొజిషన్ సర్టిఫికెట్ జారీ చేశారన్నారు. ఈ ఆధారాలను, పాడేగల్ దస్తగిరిని విచారించి సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ఈ స్థలం పాడేగల్ దస్తగిరికి సంబంధించినదని తహశీల్దార్ గీతా ప్రియదర్శిని సమక్షంలో వీఆర్వో ఆదెప్పను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ స్థలంతో దేవేంద్రమ్మకు ఎలాంటి సంబంధం లేదని సబ్ కలెక్టర్ ఆదెప్ప, దేవేంద్రమ్మకు తెలిపారన్నారు. గ్రామ నాయకుడి మాటలకు తలొగ్గిన వీఆర్వో ఆదెప్ప దస్తగిరికి వ్యతిరేకంగా తప్పుడు ఎండార్సుమెంటు పంపాడన్నారు. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు చెయ్యడం వీఆర్వోకు ఎంతవరకు సమంజసం అన్నారు. సబ్ కలెక్టర్ స్పందించి వీఆర్వో ఆదెప్పపై కఠిన చర్యలు తీసుకొని తనకు తగిన న్యాయం చేయాలని, లేనిపక్షంలో కర్నూలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు.


మాట్లాడుతున్న పాడేగల్ దస్తగిరి

# లొంగిపోతామన్న మావోయిస్టులను చంపడం అమానుషం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య..


**ఆదోని, నవంబర్ 19:**
లొంగి పోవడానికి, చర్చలు జరుపుతామని విలేకరుల మిత్రుల ద్వారా కబురు పంపి లొంగిపోవడానికి వస్తున్న మావోయిస్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్కౌంటర్ల పేరుతో కాల్చి చంపడం మహా దారుణమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య కేంద్ర ప్రభుత్వ చర్యలను తీవ్ర స్థాయిలో తప్పుపట్టారు. ఆదోనిలో ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో ఈశ్వరయ్య బుధవారం మాట్లాడుతూ లొంగిపోవడానికి వస్తున్న మావోయిస్టు నేత గిరిజన నాయకుడు మాన్వి హిడ్మా, ఆయన భార్య ఇతర అనుచరులను మారేడుమిల్లి అడుగులకు తీసుకుని వెళ్లి బూటకపు ఎన్కౌంటర్లలో చంపడం దారుణమని, ఇది ఎన్కౌంటర్ కాదని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న హత్యలని అన్నారు. మళ్లీ ఈరోజు మరో ఐదు మంది మావోయిస్టులను ఎదురుకాల్పుల పేరుతో చంపివేయడం చాలా అమానుషమని పేర్కొన్నారు. గిరిజనుల కోసం, వారి హక్కుల కోసం, అడవుల్లో ఉన్న ఖనిజ సంపద కార్పొరేట్ల స్వాధీనం కాకుండా ఆందోళన చేస్తున్న గిరిజనులకు అండగా ఉన్నందుకు మావోయిస్టులను ఈ విధంగా చంపడం రాజ్యాంగ విరుద్ధం అని ఆయన పేర్కొన్నారు. కగార్ పేరుతో ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా 1600 మంది మావోయిస్టులను ఎన్కౌంటర్ల పేరుతో చంపడం జరిగిందని అన్నారు. ఇవి ఎన్కౌంటర్లు కాదని కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి దారుణమైన హత్యలని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ మారణ హోమాన్ని ఆపాలని కోరారు. మావోయిస్టులు యొక్క అవసరం సమాజానికి ఎంతో ఉందని, వారి విజ్ఞానం ఈ దేశానికి అవసరం ఉందని కాబట్టి వారు అనవసరంగా పోలీసుల తుపాకీ గుళ్ళకు బలిదానం కావద్దని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి వారిని సమాజంలో భాగస్వామ్యం చేసే వారి మేధాశక్తిని సమాజ అభివృద్ధికి వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఈరోజు కూడా రంపచోడవరం ప్రాంతంలో ఐదు మంది మావోలను ఎదురుకాల్పుల్లో చంపినట్లు రాష్ట్ర ఇంటలిజెన్స్ ఐజి మహేంద్ర లడ్డా పేర్కొనడం జరిగిందని అన్నారు. ఈ ఎదురు కాల్పుల్లో చనిపోయినట్లు చెప్పే మాటలన్నీ కూడా ప్రజలు గమనిస్తున్నారని ఇవన్నీ కూడా ఈ మరణాలన్నీ కూడా ప్రభుత్వ హత్యలు అని అన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

# అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్‌పై టెలీ కాన్ఫరెన్స్

**అమరాపురం, నవంబర్ 19:**
వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సిఓ మంజునాథ్ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసిందని రైతులు ఈ నగదు తో వ్యవసాయ పనులు చేసుకోవడానికి ఉపయోగించాలని తెలిపారు.


అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్‌పై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న దృశ్యం. పాల్గొన్న రైతులు

# కేజీబీవీలో బాలికలకు వ్యాసరచన పోటీలు

**పెద్దకడబూరు, నవంబర్ 19 :**
పెద్దకడబూరు గ్రామంలోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా లైబ్రేరియన్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో బుధవారం బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అలాగే చిత్రలేఖనం మరియు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ ఆశాజ్యోతి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయమని స్పష్టం చేశారు. కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉన్న గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుస్తక పఠనం మీద ఆసక్తి పెంపొందించుకోవాలని హితవు పలికారు. వ్యాసరచన, చిత్రలేఖనం, క్రీడా పోటీల్లో విజేతలకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.


చిత్రలేఖనం పోటీలు నిర్వహించిన దృశ్యం


కేజీబీవీలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి

**పెద్దకడబూరు, నవంబర్ 19 :**
రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పెద్దకడబూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రం నందు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు విడుదల సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకడబూరు మండలంలో వివిధ గ్రామాలలో 9662 మంది రైతులకు రూ. 6.54 కోట్లు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి చేకూరినట్లు తెలిపారు.

ఇందులో పీఎం కిసాన్ కింద 1.71 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం కింద 2.89 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలకు ఒక్కొక్కరికి రూ. 7 వేలు జమ అయ్యాయని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతుల ప్రయోజనాల దృష్ట్యా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు.

ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ నాయకులు ఆశన్న, నౌలేకల్ రాజు, పెద్ద హనుమంతు, బొగ్గుల నరసన్న, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి

# అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ..

**ఎమ్మిగనూరు, నవంబర్ 19 :**
అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల సందర్భంగా ఎమ్మిగనూరు మండలం దైవందిన్నె గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాలను రైతులు, స్థానికులతో కలిసి వర్చువల్‌గా వీక్షించారు. అనంతరం నియోజకవర్గంలోని 38,318 మంది రైతులకు సంబంధించిన రూ.25.78 కోట్ల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి స్థానికులు, పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని వాల్మీకి విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


వాల్మీకి విగ్రహానికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ



రైతులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి . రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే


ఎరువుల డీలర్ల సంఘం, రైల్వే హమాలీల సంఘం చర్చలు జరుపుతున్న దృశ్యం

# రైల్వే గూడ్స్ రవాణా స్థలం మార్చినా హమాలీలను మార్చం

## కుదిరిన ఒప్పందం

**ఆదోని, నవంబర్ 19:**
ఆదోనిలో రైల్వే స్టేషన్ పక్కన ఉన్న రైల్వే రవాణా గూడ్స్ రైల్వే ట్రాక్‌ను ఇశ్వి రైల్వే స్టేషన్ ప్రాంతానికి మార్చినప్పటికీ ఇప్పుడు పనిచేస్తున్న హమాలీలనే అక్కడ కూడా కొనసాగిస్తామని క్రిమిసంహారక ఎరువుల డీలర్ల సంఘం అధ్యక్షులు అశోక్ ఆనందారెడ్డి, రైల్వే గూడ్స్ హమాలి సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ ఆధ్వర్యంలో హమాలీల సమక్షంలో ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా అశోకానంద రెడ్డి, ప్రకాష్ జైన్ మాట్లాడుతూ చర్చలు సామరస్య పూర్వకంగా జరిగాయని పేర్కొన్నారు. ఆదోని రైల్వే స్టేషన్ ప్రాంతం నుంచి ఎస్వి రైల్వే స్టేషన్ ప్రాంతంకు గూడ్స్ రైల్వే ట్రాక్‌ను మారుస్తున్నట్టు కొంతమంది ఏజెంట్లు రకరకాలుగా చెప్పడం వల్ల హమాలీల్లో ఉద్యోగ భద్రత పైన అపోహ ఏర్పడిందని అందువల్లనే ఇద్దరి మధ్య ఒప్పందం కుదిరిందని అన్నారు. ఆదోని రైల్వే స్టేషన్ నుండి ఈస్వి రైల్వే స్టేషన్ కు గూడ్స్ ట్రాక్ మార్చడం కూడా ఎవరి చేతిలో లేదని రైల్వే బడ్జెట్ అంతా కూడా రైల్వే శాఖ ఆధీనంలో ఉంటుందని పేర్కొన్నారు. ఎప్పుడైనా గూడ్స్ ట్రాక్ గుడ్ ట్రాక్ మారినప్పటికీ పనిచేస్తున్న అమాలీలనే తీసుకోవాలని ముందుగానే ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు.


దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు

# ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలి

## బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు..

**ఆదోని, నవంబర్ 19 :**
ఆదోని జిల్లా, పెద్ద హరివాణం కేంద్రంగా మండలాన్ని ప్రకటించాలని, పెద్ద హరివాణం గ్రామ, మండల సాధన కమిటీ నాలుగు రోజుల నుంచి చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బి.సి. నాయకులు మాట్లాడుతూ ఆదోని జిల్లా కోసం గతం నుంచి కూడా పోరాటాలు చేస్తూనే వస్తున్నామన్నారు. పభుత్వం జిల్లాల ప్రస్తావన తీసుకొని వచ్చి ప్రస్తుతం స్తబ్దత వాతావరణంలో ఆదోని రెవెన్యూ డివిజన్ వెనుకబడిన ప్రాంతం కావున కచ్చితంగా ఆదోని జిల్లా ప్రకటించేంతవరకు, అలాగే పెద్ద హరివాణం మండలాన్ని ప్రకటించేంతవరకు పోరాటాలు దశలవారీగా కొనసాగిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో బి.సి. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు, జిల్లా గౌరవ అధ్యక్షులు పి.సాయి బాబా, డివిజన్ వైస్ ప్రెసిడెంట్, దేశెట్టి ప్రకాష్, కత్తి హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.శేక్ షావాలి దేవిశెట్టి ప్రకాష్,డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కత్తి హనుమంతరావు, జాయింట్ సెక్రటరీ బెస్త ప్రకాష్, కత్తి ప్రసాద్, పట్టణ గౌరవ సలహాదారులు ఎం వీరభద్ర, నల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దీక్షలకు మద్దతు తెలుపుతున్న బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు

# సీఐఐ సమ్మిట్ ప్రచార ఆర్భాటమే

## రాష్ట్ర ప్రజలను దగా చేస్తున్న ప్రభుత్వాలలు.. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య..

**ఆదోని, నవంబర్ 19 :**
సీఐఐ మీద, దాని పెట్టుబడుల మీద, ఉద్యోగాల మీద నమ్మకం కలగడం లేదని, కాగితాల ఎంఓయూలు కాదు కావాల్సింది కాసులు కురిపించే ఎంఓయూలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి కల్పన ప్రశ్నార్థకంగానే మారుతోందని, విశాఖ వేదికగా ఆర్భాటంగా సీఐఐ పేరుతో సీఎం చంద్రబాబు సాధించిదేముందని ఆయన సూటిగా ప్రశ్నించారు. బుధవారం ఆదోనిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కోసం పెట్టుడులు, తద్వారా అభివృద్ధిని ఆహ్వానిస్తున్నామని, అదే సమయంలో సీఐఐ పేరుతో ఆర్భాటంగా చేసిన ఎంఓయూల వల్ల రాష్ట్రాభివృద్ధికి ఏం మేలు జరుగుతుందో కూటమి ప్రభుత్వం చెప్పాలన్నారు. చంద్రబాబు గతంలో చేసిన సమ్మిట్‌ల నుంచి తాజాగా విశాఖలో చేసిన సమ్మిట్‌ల వరకు ఎంత మందికి ఉద్యోగాలు కల్పించారని నిలదీశారు. 2014-19 మధ్యలో 1761 ఎంవోయూలు ఇస్తామన్న 30 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని, తీసుకున్న ఎంఓయూలలో ఎన్ని గ్రౌండ్ అయ్యాయో చెప్పాలన్నారు. అలాగే 2019-24 మధ్య జగన్ చేసిన 387 ఎంఓయూలు 13 లక్షల కోట్ల పెట్టుబడులు 20 లక్షల ఉద్యోగాల హామీ అమలుకు నోచుకోలేదన్నారు. చంద్రబాబు, జగన్ ప్రభుత్వాల హయాంలో కలిసి ఇస్తామన్న 50 లక్షల ఉద్యోగాలు వచ్చి ఉంటే....రాష్ట్రంలో నిరుద్యోగం ఎందుకు పెరుగుతుందని ప్రశ్నించారు. దీంతో ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను, రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం పెట్టుబడులు అకొరగానే వచ్చాయని, దాంతోనే నిరుద్యోగం పెరిగిపోయిందని, ఉద్యోగ కల్పన దూరమైందని వివరించారు. సీఐఐ సమ్మిట్ పేరుతో చంద్రబాబు ప్రచార ఆర్భాటం మినహా, రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. దాదాపు 18 నెలల్లో 20 లక్షల ఉద్యోగాలు వచ్చేశాయని కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారం అవాస్తమని అన్నారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రావాలని, పరిశ్రమలు రావాలని ఆశిస్తున్నామని, అదే సమయంలో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనతో ప్రజలను మభ్యపెట్టడం గత, ప్రస్తుత ప్రభుత్వాలకే సరిపోయిందన్నారు.

ఒక వైపు విశాఖ ఉక్కు కర్మాగారంపై చంద్రబాబు డ్రామాలాడుతున్నారని దుయ్యబట్టారు. క్రమేపీ ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేసేలా ఆయన ఆలోచనలున్నాయని, ఇటీవల కార్మికులపై సీఎం చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్నారు. ప్లాంట్‌ను ఆదానీకి కట్టబెట్టేందుకు కుట్రకు పాల్పడుతున్నారని, గతంలో 30వేలకుపైగా విశాఖ ఉక్కు కర్మాగారంలో ఉద్యోగులు ఉండగా..ఇప్పుడు ఆ సంఖ్య 18వేలకు కుదించుకుపోయిందని తెలిపారు. ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ..ఉద్యోగాలను కుదించేస్తూ, కొత్త ఉద్యోగాల కల్పన ఎక్కడ నుంచి చేస్తారని నిలదీశారు. సమ్మిట్‌ల ద్వారా వచ్చిన పెట్టుబడులతో ప్రజలకు నమ్మకం లేదని, 613 ఎంఓయూలు, 16.31లక్షల ఉద్యోగాలు, 13లక్షల కోట్ల పెట్టుబడులపై సీఎం వాస్తవ వివరాలను వెల్లడిరచాలన్నారు. అవి ఎప్పటిలోగా అమలు అవుతాయో చెప్పాలని, గత 11 సంవత్సరాల ముఖ్యమంత్రులుగా చంద్రబాబు, జగన్ పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగ కల్పన శూన్యమని తెలిపారు. విభజన హామీల అమలులోనూ గత, ప్రస్తుత ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. ప్రత్యేక హోదా సాధన, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం తదితర అన్ని విషయాల్లో ప్రభుత్వాలు ప్రజలను దగా చేశాయని దుయ్యబట్టారు. ఈ సమ్మిట్ ద్వారా ప్రజలకు, రాష్ట్రాభివృద్ధికి ఒరిగిందేమీ లేదని, కేవలం ప్రచార ఆర్భాటమేనని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తిగా విస్మరించారని, సంక్షేమ పథకాలు అరకొరగానే అమలు చేస్తున్నారని తూర్పారబట్టారు. ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య గారు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కెవిపి ప్రసాద్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. రామాంజనేయులు రైతు సంఘం నాయకులు జగన్నాథం సిపిఐ నాయకులు సుదర్శన్ ,వీరేష్, కల్లుబావి రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

# రాయలసీమకు జలకళ నా దూరదృష్టే..



## అట్లూరు ఏఈగా కృష్ణయ్య

**అట్లూరు, నవంబర్ 19:**
మండల విద్యుత్ శాఖ ఏఈగా కృష్ణయ్యబుధవారం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఏఈగా పనిచేసిన విజయ్ కుమార్ ఇటీవల బదిలీపై గోడౌన్ ఏడిగా ప్రమోషన్ పొంది కడపకు వెళ్లారు. ఆయన స్థానంలో బద్వేల్ లో పనిచేస్తున్న కృష్ణయ్య బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా కృష్ణయ్యను గోపవరం ఏఈ శివకుమార్ సిబ్బంది, తదితరులు సత్కరించారు.

## మక్కా యాత్రలో 45 మంది సజీవ దహనం బాధాకరం
### డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..

**బద్వేల్, నవంబర్ 19 :**
పవిత్ర మక్కాయాత్రలో జరిగిన ప్రమా దంలో 45 మంది హైదరాబా దీయులు సజీవ దహనమైన సంఘటన అత్యంత బాధాకరమని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ అల్లాను ప్రార్థిస్తున్నట్లు ఆయన బుధవారం ఓ సంతాప ప్రకటనలో కోరారు. ఒక డ్రైవర్ చేసిన తప్పిదంతో విశ్రాంత రైల్వే ఉద్యోగి నసీరుద్దీన్ కుటుంబానికి చెందిన 18 మంది చనిపోవడం . మాటలకందని విషాదంగా పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా మక్కా దర్శనం చేసుకుని, అల్లాహ్ ని ప్రార్థించి అందరూ బాగుండాలని కోరుకుంటారు. కానీ ఈ యాత్రలో ఇంత పెద్ద విషాద సంఘటన జరగడం దురదృష్టకరంగా పేర్కొన్న ఆయన మృతుల కుటుంబాలకు తీర్చని లోటుగా తెలిపారు. అక్కడ ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరారు.





## పక్కా గృహం కోసం దరఖాస్తులు చేసుకోండి
### హౌసింగ్ ఏఈ ప్రతాప్ రెడ్డి ..

**ముద్దనూరు, నవంబర్ 19 :**
ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీ,ఎం ఏ,వైజీ) పథకం కింద అర్హత ఉన్న అభ్యర్థులు ప్రభుత్వ గృహాల మంజూరు కొరకు దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ ఇంజనీర్ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం ఉన్న అర్హులైన అభ్యర్థులు ఈనెల 30 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోవడానికి సంబంధిత సచివాలయ ఇంజనీరింగ్ అధికారులను సంప్రదించి మీ రేషన్ కార్డు భార్యాభర్త ఆధార్ జిరాక్సులు అందజేసి హౌసింగ్ యాప్ లో నమోదు చేయించాలని తెలిపారు. అనంతరం ఇంజనీరింగ్ అసిస్టెంట్ అధికారి మీరు దరఖాస్తులు లో చేసిన స్థలం వద్దకు వచ్చి పరిశీలించి ప్రభుత్వం ఇచ్చిన అప్ నందు జియో టాకింగ్ మీ ఇంటి యొక్క నిర్మాణ స్థలమును తీసి దరఖాస్తును సిఫారసు పై అధికారులు అప్లోడ్ చేయబడుతుందని తెలిపారు. అయితే నిబంధన మేరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సొంత గృహము ఉండి ఇదివరకు ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరైన వారు నెలసరి ఆదాయము 15000 మించి ఉండకూడదని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని తెలిపారు.



ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే మాధవి కుటుంబ సభ్యులు

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే మాధవి కుటుంబ సభ్యులు

**కడప, నవంబర్ 19**
అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల కు పెండ్లిమర్రి మండలం లో ఏర్పాటు చేసిన కార్య క్రమము లో రైతులతో కలసి నిధుల విడుదల కార్యక్రమం లో పాల్గొనేందుకు బుధవారం మధ్యాహ్నం కడపకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి కుటుంబ సభ్యులు కలిశారు. ఎమ్మెల్యే మాధవి తో పాటు, టిడిపి జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి, కడప క్రికెట్ స్టేడియం చైర్మన్ రెడ్డప్ప గారి శ్రవణ్ రాజు రెడ్డి లు కలిసి ముఖ్యమంత్రి కి స్వాగతం పలికారు. సీఎంతోతో కలిసి కుటుంబ సభ్యులు మాట్లాడారు. అనంతరం అనంతరం సీఎంతో గ్రూప్ ఫోటో దిగారు.

## రైతులు డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయాలి.. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ యోజన విధులు విడుదల .. ముఖ్యమంత్రి చంద్రబాబు.

**కడప, నవంబర్ 19:**
రాయలసీమలో జలకళ నా దూరదృష్టే ,నదుల అనుసంధానం, ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వడం నా ఆశయం .ప్రభుత్వాలు ఆదుకోకపోతే రైతుల పరిస్థితి ప్రశ్నార్థకం అవుతుంది. రైతులు కూడా డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయాలి అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బుధవారం కడప జిల్లా పెండ్లి మర్రి మండలంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన పథకం నిధులను కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రెండోసారి పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పెండ్లిమర్రి మండలం పగడాల పల్లి పంచాయతీలోని చిన్న దాసరి పల్లిలో చెక్కుల పంపిణీ ,రచ్చబండ కార్యక్రమంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నదుల అనుసంధానం చేస్తానని ,ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తానని ఇదే నా ఆశయమని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన రెండో విడత 7000 రూపాయల చొప్పున 46.85 లక్షల మంది రైతులకు రూ,3315 కోట్లు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు .ప్రకృతి వ్యవసాయం లో మన రాష్ట్రం ముందుండాలని, అప్పుడు రైతులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. నేనూ రైతు బిడ్డనే ,మా తండ్రి వ్యవసాయం చేస్తుంటే నేను కూడా సహకరించానని పేర్కొన్నారు .రైతులందరూ టెక్నాలజీని ఉపయోగిస్తే సాగు భారం తగ్గుతుందని సూచించారు. అన్నదాతలు వ్యవసాయంలో పాత విధానాన్ని వదిలి కొత్త మార్గాన్ని అన్వేషించాలని కోరారు .కొన్ని ప్రభుత్వాలు ఆదుకుంటాయి మరి కొన్ని ప్రభుత్వాలు ఆదుకోవని అప్పుడు రైతుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఉంది కాబట్టే రైతులకు మేలు జరుగుతుంది అని పేర్కొన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ వంటి వాటిల్లో మనం ముందుండాలని రైతులకు సూచించారు
సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ గా చేశామని, అన్ని జయప్రదం చేసింది ఎన్ డి ఏ కూటమేనని, వ్యవసాయాన్ని కూడా లాభసాటిగా మారుస్తామని చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రకృతి ఆహ్లాదకర వాతావరణంలో అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల చేయడం ఆనందంగా ఉందని అన్నారు .రైతులు కూడా సాగు తీరు మార్చుకొని పంచ సూత్రాలు పాటిస్తే వ్యవసాయంలో మార్పులు తీసుకొచ్చినట్లు అవుతుందని సూచించారు. కొత్త వ్యవసాయ పద్ధతులు అనుసరించాలని కోరారు. సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగిస్తూ మరింత సంక్షేమం ఇస్తామని చెప్పారు. నేరుగా నిధులు రైతుల ఖాతాల్లో వేస్తున్నామని పేర్కొన్నారు. సమస్యలు అనేక రాష్ట్రాల్లో ఉన్నాయని పంచ సూత్రాల్లో ఒకటవది నీటి భద్రత, రెండోది వ్యవసాయ ఆధారిత పంటలు, అలాగే అగ్రిటెక్ ,వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు కావాల్సిందన్నారు .మన వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లోకి వెళ్లేలా చర్యలు చేపట్టాల్సిం ఉందని, ప్రధాని కూడా అదే చెబుతున్నారని తెలిపారు.
ఎక్కడైనా నీళ్లు ఉన్నచోటే నాగరికత ఉంటుందని ,భామినే జలాశయం గా మార్చాలని అన్నారు. రాయలసీమలో కూడా నీటి కష్టాలు ఉన్నాయని ,ఎడారిగా ఉన్న రాయలసీమను దివంగత ఎన్టీ రామారావు చిగురింప చేశారని పేర్కొన్నారు. పట్టిసీమ ద్వారా కోస్తాకు నీళ్లు ఇచ్చి మిగిలిన నీళ్లను రాయలసీమకు మళ్ళించామని చెప్పారు. వరద నీళ్లు సముద్రం పాలు కాకుండా రాయలసీమలో అన్ని జలాశయాలు నింపామన్నారు .రాష్ట్రంలో నదుల అనుసంధానం ద్వారా రిజర్వాయర్లలో నీరు పెడితే ఎలాంటి సమస్య రాదని అన్నారు. గతంలో 9 మీటర్లు ఉండే భూగర్భ జలాలు ఇప్పుడు 7.3 మీటర్లకు పెరిగాయన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రతి ఎకరకు నీళ్లు ఇస్తామని పేర్కొన్నారు .కడప జిల్లాలోని సర్వాయి సాగర్ సాగర్ ప్రాజెక్టు పూర్తి చేశామని, గతంలో ఇజ్రాయెల్ టెక్నాలజీ ద్వారా స్వీకారం చుట్టామన్నారు. మైక్రో ఇరిగేషన్ పైనే ఒక రిపోర్ట్ కేంద్రానికి ఇచ్చానని ,ఉన్న నీళ్లను చూసి ఆనందపడటం కాదు నీటి నిల్వలు తగ్గకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరు చర్య తీసుకోవాలని సూచించారు. భూగర్భ జలాలు అడుగంటకుండా ఉంటే చెట్లు చామలు పెరిగి భూతాపం తగ్గుతుందన్నారు.
బియ్యం తినే వారి సంఖ్య తగ్గిపోతుందని ,పండ్లు, కూరగాయలు, మిల్లెట్స్ వంటి చిరుధాన్యాలపై ఆసక్తి పెరిగిందని ఈరోజు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా జొన్నలు, సొద్దలు, కొర్రలు, రాగులు, వంటి చిరుధాన్యాలపైనే ఆసక్తి చూపాలని సమావేశంలో పేర్కొనడం కూడా జరిగిందన్నారు. అందుకే రైతులు డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. పండించిన పంటలలో ఎక్కువ రసాయనాలు ఉండడంవల్ల పంటల ఉత్పత్తులను రిజెక్ట్ చేస్తున్నారని ,క్రిమిసంహారక మందులు, ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. 18 లక్షలు ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేసే రాష్ట్రంగా దేశంలో ఏపీ ముందందన్నారు. ఒకప్పుడు పంజాబ్ ,ఏపీ దేశానికే అన్నదాత లని, ఇప్పుడు పంజాబ్ నుంచి ఢిల్లీకి ఒక ట్రైన్ క్యాన్సర్ రోగులుతో వెళుతున్నారు.రాష్ట్రంలో గత ఐదేళ్ళగా భూసార పరీక్షలు చంపేశారని, శాస్త్రీయత లేకుండా ఎరువులు వాడడం సరికాదన్నారు.
గత పాలకులు రాష్ట్రంలో విద్వంస పాలన సాగించారని ,ఇప్పుడు అభివృద్ధి వైపు ముందుకు వెళుతున్నామని చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వాన్ని విమర్శించారు. అప్పటి ప్రభుత్వంలో రోడ్లు గుంటలు గుంటలుగా మారి రహదారులు ఇబ్బందికరంగా ఉండేవని,కూటమి ప్రభుత్వం వచ్చాక వాటన్నింటిని సరి చేస్తూ ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ప్రజలంతా వారికి ఎదురు మాట్లాడితే ఎక్కడ పోలీసులు వస్తారన్న భయంతో బిక్కిమంటూ జీవనం సాగించాలని పోలీసులు కూడా ఏమీ చెప్పుకోలేక ఇబ్బందులు పడ్డారని మన ప్రభుత్వం వచ్చాక అందరి ముఖాలలో నవ్వును చూసానని గతంలో మహానాడు ప్రోగ్రాం జరిగినప్పుడు వచ్చిన జనాలను ఇప్పుడు వచ్చిన జనాలను చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని రాక్షస పాలన రాకుండా మీరే చూసుకోవాలని రాష్ట్రంలో మంచి నాయకుడు ఉన్నంతవరకు ప్రజలకు మంచి జరుగుతుందని ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి , జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ నచకేత్ విశ్వనాథ్, కమలాపురం నియోజవర్గంలోని టిడిపి నాయకులు ,అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు .



సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు



రైతులకు చెక్కు అందిస్తున్న సీఎం చంద్రబాబు





రైతులతో మాట్లాడుతూ ట్రాక్టర్లో వెళ్తున్న సీఎం. కూరగాయల గురించి రైతులతో తెలుసుకుంటున్న సీఎం చంద్రబాబు









సేంద్రీయ ఎరువుల గురించి తెలుసుకుంటున్న సీఎం చంద్రబాబు. ఉద్యాన పంటల గురించి రైతుతో మాట్లాడుతున్న సీఎం. వాతావరణంలో జరిగే మార్పులను ముందుగానే రైతులకు తెలియజేసే యంత్రాలను పరిశీలిస్తున్న సీఎం. ముఖ్యమంత్రి చంద్రబాబును సన్మానించిన రైతులు

# ఘనంగా 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు

## ప్రొద్దుటూరు కో-ఆపరేటివ్ బ్యాంక్ స్థాపించి 104 సంవత్సరాలు రూ. 80 కోట్ల డిపాజిట్ల సేకరణ.. రూ. 63 కోటరుణాలు మంజూరు.. ప్రొద్దుటూరు టౌన్ బ్యాంక్ అధ్యక్షులు బొగ్గుల వెంకటసుబ్బారెడ్డి ..

**ప్రొద్దుటూరు, నవంబర్ 19:**
ప్రొద్దుటూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ 1921 సంవత్సరములో ప్రారంభించారని ఇప్పటికీ బ్యాంక్ స్థాపించి దిగ్విజయంగా 104 సంవత్సరాలు అయిందని ఎంతో గర్వకారణమని ప్రొద్దుటూరు కోపరేటివ్ టౌన్ బ్యాంక్ అధ్యక్షులు బి వి సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని ప్రొద్దుటూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లో 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు బివి సుబ్బారెడ్డి , ముఖ్యఅతిథి జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య హాజరై లోన్లు మంజూరైన వారికి చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. నేషనల్ బ్యాంకులో కు ధీటుగా ప్రొద్దుటూరు కోపరేటివ్ బ్యాంక్ ప్రజల కు సేవలను అందిస్తుందని అన్నారు. 104 సంవత్సరాల నుంచి ఎన్నో ఒడిదుడుగులు అధిగమించి హౌసింగ్ లోన్, బంగారు లోన్, వెహికల్ లోన్స్ ఇస్తూ ముందుకు దూసుకెళుతుందన్నారు. ఇప్పటివరకు బ్యాంకులో ? 80 కోట్లు రూపాయలు డిపాజిట్లు ఉన్నాయని అలాగే ? 63 కోట్లు ప్రజలకు వివిధ రకాల లోన్లు ఇచ్చామని అన్నారు. ప్రొద్దుటూరు కోఆపరేటివ్ బ్యాంక్ లో 9,000 మంది సభ్యులు ఉన్నారన్నారు. ?2.5 కోట్లు షేర్ క్యాపిటల్ ఉందన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు తాము ఎప్పుడు కృషి చేస్తుంటామన్నారు. పొద్దుటూరు కోపరేటివ్ బ్యాంక్ తో పాటు ఎర్రగుంట్ల ,కడపలో కూడా బ్రాంచ్లు ఉన్నాయని మరిన్ని చోట్ల విస్తరించాలని ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి సహకారం సహకారంతో మరింత ముందుకు వెళ్తామని అన్నారు. మొట్టమొదటగా సహకార సంఘం ఇంగ్లాండ్ దేశంలో 1884 సంవత్సరంలో ప్రారంభం అయిందన్నారు. ఒకరి కోసం అందరం అందరి కోసం ఒకరు అన్నదే పరస్పర సహకారం అన్నారు.1976 డిసెంబర్ 31 వ తేదీన ప్రొద్దుటూరు కోఆపరేటివ్ బ్యాంక్ ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం1949 క్రింద ప్రాథమిక సహకార బ్యాంకుగా గుర్తించబడిందన్నారు.1980 సంవత్సరంలో సహకార చట్టం అమల్లోకి వచ్చిందని అప్పటినుంచి దేశవ్యాప్తంగా సహకార వారోత్సవాలు జరుగుతున్నాయని అని అన్నారు.
దేశవ్యాప్తంగా 7657 బ్యాంకులో ఉన్నాయని ఆంధ్రప్రదేశ్లో 47 బ్యాంకులు ఉన్నాయన్నారు. బ్యాంక్ అభివృద్ధి కోసం ప్రతి ఉద్యోగి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆర్.బి గైడ్లైన్స్ ఫాలో అవుతూ ప్రజలకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సహకార శాఖ అధికారి వైఎస్సి సత్యానందం , జిల్లా సహకార ఆడిట్ అధికారి ఎం బ్రహ్మానంద రెడ్డి, కో-ఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ వి శ్రీనివాస్, బ్యాంక్ పాలకవర్గం కె నిరంజన్ రెడ్డి, అక్రమ్, సభ్యులు, ఉద్యోగస్తులు, ప్రజలు పాల్గొన్నారు .



మాట్లాడుతున్న ప్రొద్దుటూరు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు బివి సుబ్బారెడ్డి





లోన్ చెక్కులు అందజేస్తున్న అధ్యక్షులు బివి సుబ్బారెడ్డి , ముఖ్యఅతిథి జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య. హాజరైన సభ్యులు

## నారా భువనమ్మకు ఘన స్వాగతం

**రామకుప్పం, నవంబర్ 19:**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సతీమణి ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనమ్మకు కుప్పం పర్యటనకు విచ్చేసిన ఆమెకు కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బుధవారం బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుంచి కోలార్ వారి కోట మీదుగా మండలంలోని చల్దిగానిపల్లి గ్రామానికి చేరుకున్నారు.ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పుష్పగుచ్చం అందించి స్వాగతించారు. నాలుగు రోజుల కుప్పం నియోజకవర్గం పర్యటన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతల మునస్వామి, నారాయణ చారి, టిడిపి అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, నేతలు చిన్నకృష్ణ, రామరాజు నాయక్, గంట్లప్ప గౌడు, మహిళలు పాల్గొన్నారు.



భువనమ్మకు స్వాగతం పలుకుతున్న నేతలు

## ఉపాధి హామీ కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి
### ఎంపీడీవో సుబ్బారెడ్డి.. ఏపిఓ లక్ష్మీనారాయణ..

**దువ్వూరు, నవంబర్ 19:**
దువ్వూరు మండలంలోని ఉపాధి హామీలో పని చేసే కూలీలకు ఈ కేవైసీ పూర్తి చేయాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలియజేశారు.బుధవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుబ్బారెడ్డి, ఏపిఓ లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ 2026 27, సంవత్సరం సంబంధించి మండలంలో ఉపాధి హామీ పథకంలో చేయు పనులను గ్రామాలలో ఈ నెల చివరిలోపు గుర్తించాలని తెలిపారు.ఉపాధి హామీ కూలీలకు ఈకెవైసి పూర్తి చేయించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలోఉపాధి హామీ ఈసీ ఇందిరా ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఏపిఓ లక్ష్మీనారాయణ..

# రైతు బాగుంటే దేశం, రాష్ట్రం బాగుంటాయి

### అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదల .. జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..

**మదనపల్లె, నవంబర్ 19 :**
రైతు బాగుంటే దేశం రాష్ట్రం బాగుంటాయని జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం అంగళ్లులోని భారత్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఏపీ పర్యావరణ పరిరక్షణ సంస్థ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పర్వీన్‌తాజ్, నియోజకవర్గ సమన్వయకర్త సీడు మల్లికార్జుననాయుడు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశామన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ.. సూపర్ సిక్స్‌ను అమలు చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రెండో విడతతో కలిపి ఇప్పటివరకు రైతుల ఖాతాలో రూ .14వేలు జమ చేసామన్నారు. పెన్షన్లు 4వేలకు పెంపు, ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ, స్త్రీ శక్తి పథకం, అన్నదాత సుఖీభవ.. ఇలా పథకాలను విజయవంతంగా అమలు చేశామన్నారు. గత పాలకులు అరాచక పాలన సాగిస్తే నేడు సీఎం చంద్రబాబు రైతు పక్షపాతిగా పరిపాలన సాగిస్తున్నారని గతంలో ప్రభుత్వ అరాచకాలకు భయపడి పరిశ్రమలు పారిపోయే పరిస్థితి నుండి విశాఖ సిఐఐ సదస్సు ద్వారా రూ.13లక్షల కోట్లకు పైగా అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులు వచ్చాయన్నారు. నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నాడు యువగళం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన మాటకు కట్టుబడి కష్టపడి పని చేస్తూ.. పరిశ్రమలు తీసుకురావడం ఉద్యోగ అవకాశాలు కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. వ్యవసాయంతో పాటు ప్రతి రంగంలో సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, రైతు బాగుంటే రాష్ట్రం దేశం బాగుంటాయని నమ్మి పాలించే ప్రభుత్వం మా కూటమి ప్రభుత్వమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే గుంతల రహిత రహదారుల లక్ష్యంగా రూ. 1081 కోట్లతో రహదారులును తీర్చిదిద్దామని, ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రహదారులు మళ్ళీ దెబ్బతిన్నాయని.. తిరిగి త్వరలో ఆ రహదారులను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇప్పటి వరకు రహదారులకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి దాదాపు రూ.16కోట్ల చొప్పున నిధులు ఇచ్చామని, వర్షాకాలం పూర్తయిన నేపథ్యంలో రహదారుల అభివృద్ధి పనులను మరింత ముమ్మరం చేస్తామన్నారు. అన్నదాత సుఖీభవ రెండో విడతలో భాగంగా అన్నమయ్య జిల్లాకు చెందిన 1,88,408 రైతుల ఖాతాల్లో రూ.126.60 కోట్లు జమ చేశామని, రాయచోటిలో రూ. 26 కోట్లు, రాజంపేటలో రూ.14 కోట్లు, రైల్వేకోడూరులో రూ.16కోట్లు, మదనపల్లిలో రూ.13 కోట్లు, పీలేరులో రూ. 25కోట్లు, తంబళ్లపల్లిలో రూ. 30 కోట్లు మేర.. రైతులు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం రైతు అనుకూలమేనని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నేడు అన్నదాత సుఖీభవ నిధులు విడుదలయాయని, రైతులు ఈ నిధులను సద్వినియోగం చేసుకొని వారి జీవితాలలో గణనీయమైన మార్పు రావాలని కోరారు.

**స్టాల్స్‌ను పరిశీలించిన మంత్రి..**
వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను వ్యవసాయశాఖ అధికారులు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రతో కలసి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, చెప్పారు ఏపీ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


అంగళ్ళులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి


రైతులకు రెండవ విడత అన్నదాత సుఖీవన చెక్కులను అందజేస్తున్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, జేసీ ఆదర్శ రాజేంద్ర. వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి, జేసీ, వ్యవసాయశాఖ అధికారులు. అన్నదాత సుఖీభవ సమావేశానికి హాజరైన తంబళ్లపల్లె నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు

## పొలాలపై జంట ఏనుగుల వరుస దాడులు
### అధికారుల హెచ్చరికలతో అప్రమత్తమైన రైతులు ..

**రామకుప్పం, నవంబర్19:**
మండలంలోని ననియాల, ననియాల తాండ అటవీ సమీప గ్రామాల్లో జంట ఏనుగులు పంటలపై వరుస దాడులు చేస్తున్నాయి. మంగళవారం రాత్రి ననియాల గ్రామ సమీపంలోని బాబు, జయప్ప, మురుగమ్మ, లకు చెందిన వరీ, బీన్స్, శ్రీరామప్పకు చెందిన మామిడి చెట్టు కొమ్మలు విరిచాయి. అటవీ శాఖ సిబ్బంది రైతులు అప్రమత్తంగా ఉండాలని ననియాల తండా గ్రామస్తులతో పలు సూచనలు చేశారు. జంట ఏనుగులు అడవిలోని కూటల్ల వంక ప్రదేశంలో ఉన్నాయి. బుధవారం రాత్రి ననియాల, ననియాల తాండ, జీడిమాకులపల్లి, రామాపురం తండా, నారాయణపురం తాండ పరిసర ప్రాంతాల్లో సంచరించే అవకాశం ఉందని రైతులకు తెలిపారు. రాత్రి సమయంలో పొలాల వద్దకు వెళ్లకుండా, విద్యుత్ తీగలు ఏనుగులకు తగిలేనంత ఎత్తులో ఉంటే వాటిని తొలగించాలని తెలిపారు. ఏనుగులు సంచరిస్తే అటవీ అధికారుల 8919 668651, 63016675 21 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.


వరి పంటను పరిశీలిస్తున్న అటవీ సిబ్బంది


ననియాల తాండ గ్రామంలో ఏనుగుల దాడులపై పలు సూచనలు ఇస్తున్న అటవీ అధికారులు

## మంత్రిగారూ.. పట్టణ రహదారి విస్తరణపై దృష్టి సారించండి
### కొనసాగుతున్న కోటి సంతకాల సేకరణ.. వైసీపీ ఇన్‌చార్జ్ నిసార్ అహమ్మద్

**మదనపల్లె, నవంబర్ 19 :**
మదనపల్లె రోడ్ల దుస్థితిపై దృష్టి సారించాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్ చేశారు. బుధవారం మదనపల్లె మున్సిపాలిటీ 30 వార్డులో కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిసార్ అహమ్మద్, నియోజకవర్గం వైసీపీ పరిశీలకురాలు నూతనకాలువ అనూష రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ చారిత్రకమైన నేపథ్యం కలిగిన మదనపల్లెలో రోడ్లు, రహదారులు అధ్వాన్నంగా మారాయని, వాటిపై దృష్టి సారించాలని రోడ్లు భవనాల శాఖ మంత్రిని కోరారు. స్థానిక పుంగనూరు రోడ్డు వై జంక్షన్ శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహం వద్ద నుంచి అన్నమయ్య సర్కిల్ వరకు ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. నిత్యం వివిధ పనుల మీద ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు ఇక్కడి రోడ్ల పరిస్థితిపై చర్చించడం జరుగుతోందని చెప్పారు. ముఖ్యంగా బాహుదా కాలువ పై కొత్తగా బ్రిడ్జల నిర్మాణం చేపట్టాలని సూచించారు. పట్టణం రోడ్లు వెడల్పు ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బెంగుళూరు రోడ్డుకు బైపాస్ వేయాలని, తద్వారా పట్టణంలో ట్రాఫిక్ తగ్గుతుందని సూచించారు. మదనపల్లె నుంచి రామసముద్రం, నిమ్మనపల్లె, బెంగుళూరు రహదారి గుంతల మాయమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రోడ్లు భవనాల శాఖ మంత్రిగా కాకుండా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా వీటిపై కార్యాచరణ ప్రకటించాలని కోరారు. వైద్య కళాశాలు పిపిపి విధానంలో కాకుండా ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. పేదలకు వైద్యం అందించే మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో ఆధునిక యంత్ర పరికరాలు గుంటూరుకు తరలింపు సమంజసం కాదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకువచ్చిన ఆరోగ్య శ్రీ పథకం నేడు నిర్వీర్యం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నెట్ వర్క్ ఆసుపత్రులకు గ్రాంట్ చెల్లింపు సక్రమంగా లేక చాలా ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ నిరాకరించి పేదలకు వైద్య అందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, కౌన్సిలర్ సరిత, వైసీపీ జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు ప్రసాద్ బాబు, ఈశ్వర్ నాయక్, బాలగంగాధర్ రెడ్డి, రవి, రఫీ, మాధవరెడ్డి, శారదా రెడ్డి, యూనస్, ఎన్. నవాజ్ అలీ ఖాన్, వినీతా బాయి పాల్గొన్నారు.


మదనపల్లె-పుంగనూరు రహదారిలో పడిన గుంతలరోడ్లపై నిరసన తెలుపుతూ మాట్లాడుతున్న వైసీపీ ఇన్‌చార్జ్ నిసార్‌అహమ్మద్

# తంబళ్లపల్లె ఇన్‌చార్జ్ పదవికై పోటాపోటీ

### జయచంద్రారెడ్డి వర్సెస్ శంకర్ యాదవ్.. మంత్రి సమక్షంలో రెండువర్గాల తోపులాట.. అన్నదాత సుఖీభవ సమావేశంలో ఉద్రిక్తత.. వేదికపై ఉన్న మల్లికార్జుననాయుడిని కిందకు దింపేసిన మంత్రి.. సద్దుమణిగిన వివాదం..

**మదనపల్లె, నవంబర్ 19 :**
తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ దాసరపల్లి జయచంద్రారెడ్డి నకిలీ మద్యం కేసు బయటపడటంపై అధిష్టానం పార్టీ నుంచీ సస్పెండ్ కావడంతో ఇన్‌చార్జ్ పదవి ఖాళీ ఉండటంతో నియోజకవర్గ పరిశీలకులు పోలంరెడ్డి దినేష్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ పర్యవేక్షణలో ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకంపై కురబలకోట మండలం అంగళ్ళు కేంద్రం భారత్ కల్యాణ మండలంలో నిర్వహించారు. వేధికపైకి నియోజకవర్గ సమన్వయకర్త సీడు మల్లికార్జుననాయుడు ఆశీనులు అయ్యారు. దీంతో మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గీయులు తిరుగుబాటు చేశారు. మరోవైపు దాసరపల్లి జయచంద్రారెడ్డి వర్గీయులు పోటీపడటం రెండువర్గాల మధ్య.. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలోనే పదవికై రెండు వర్గాలు పోటాపోటీ నినాదాలు చేయడంతో కొంత ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. నియోజకవర్గం సమన్వయకర్త అంటూ మంత్రి సీడ్ మల్లికార్జున నాయుడును వేదికపైకి ఆహ్వానించడంపై మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గీయులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మల్లికార్జున నాయుడును వేదికపై నుండీ దింపే వరకూ ఒప్పుకోమని మంత్రితో వాగ్వాదం చేస్తూ భీష్మించడంతో చివరకు మల్లిఖార్జున నాయుడుని వేదిక నుండీ కిందికి దింపడం జరిగింది. దీంతో తెదేపా శ్రేణులు శాంతించారు. వేధికపై ఆశీనులైన సమన్వయకర్త మల్లికార్జుననాయుడుని వేధిక నుంచీ కిందకు దింపి వేయడంతో దాసరపల్లి జయచంద్రారెడ్డి వర్గం తిరుగుబాటు చేస్తూ వేధికపైకి దూసుకెళ్ళారు. దీంతో అప్పటికే అప్రమత్తమైన మదనపల్లె డీఎస్పీ మహేంద్ర, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది వారిని చెదరగొట్టారు. కార్యకర్తలు సంయమనం పాటించాలని, అధిష్టానం త్వరలో ఇన్‌చార్జ్ నియామకం చేపడుతుందని చెప్పుకొచ్చారు. కార్యక్రమం మొదలు కాకముందే మంత్రి ఎదుటే తెలుగు తమ్ముళ్ల సభా ప్రాంగణం వద్ద రసాభసగా చేశారు.


వేదికపై కూర్చున్న మల్లికార్జున నాయుడును కిందకు పంపాలని మంత్రిని డిమాండ్ చేస్తున్న తంబళ్లపల్లె కార్యకర్తలు
మల్లికార్జున నాయుడుని కిందకు పంపిచేస్తున్న మంత్రి జనార్ధన్ రెడ్డి

**సీడ్స్ మల్లికార్జున నాయుడుని పరామర్శించిన మంత్రి మండిపల్లి, శ్రీరామ్‌చినబాబు.**
తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమావేశంలో తీవ్ర అస్వస్థతకు గురైన సమన్వయకర్త సీడ్స్ మల్లికార్జున నాయుడును మదనపల్లె పట్టణం శ్రీ సంజీవిని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా, క్రీడ యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆసుపత్రి వద్దకు చేరుకుని మల్లికార్జున నాయుడుని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు మంత్రి సూచించారు. బుధవారం అంగళ్లు భారత్ కల్యాణ మండపంలో జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ రెండో విడత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వేధికపైకి మల్లికార్జున నాయుడు రావాలని ఆహ్వానించారు. ఆయన వేధికపైన కూర్చున్న వెంటనే శంకర్ వర్గీయులు టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. స్టేజ్ పై నుండి దిగిపోవాలని డిమాండ్ చేశారు. దీంతో మల్లికార్జున నాయుడు స్టేజ్ నుండి దిగిపోవాల్సి వచ్చింది. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమావేశం నిర్వహిస్తుండగా కిందనే నిలబడి ఉన్న మల్లికార్జున నాయుడు అస్వస్థతకు గురై కుప్పకూలాడు. వెంటనే అక్కడున్న టిడిపి కార్యకర్తలు మెరుగైన చికిత్స కోసం మదనపల్లిలోని సంజీవని ఆసుపత్రికి తీసుకువచ్చారు. డాక్టర్లు ఆయనకు మెరుగైన వైద్యం అందించారు. విషయం తెలుసుకున్న మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాలకు చెందిన భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆసుపత్రి చేరుకున్నారు.


మల్లికార్జుననాయుడను ఆసుపత్రిలో పరామర్శిస్తున్న రాష్ట్ర మంత్రి మండిపల్లి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లికార్జున నాయుడుని పరామర్శిస్తున్న తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు

# రాష్ట్రంలో రూ.1075 కోట్లతో గుంతలులేని రహదారులు

### ఐదేళ్లలో రోడ్ల అభివృద్ధి మరచిన వైసీపీ.. ఏడాదిలోనే రూ.1000 కోట్లతో 175 నియోజకవర్గాల్లో రోడ్లు.. సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో అభివృద్ధి-సంక్షేమం రెండుకళ్లు.. గూగుల్ రాకతో పెట్టుబడులతో పెద్దపెద్ద కంపెనీలు.. రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి..

**మదనపల్లె, నవంబర్ 19 :**
రాష్ట్రంలో రూ.1075కోట్లతో గుంతల లేని రహదారులు ఏర్పాటు చేయడం జరిగిందని, మరో వెయ్యికోట్లతో కొత్త రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి, అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రోడ్ల అభివృద్ధి మరచి జగన్ కార్యాలయానికి పరిమితం అయ్యారని ఎద్దేవా చేసారు. ఏడాదిలోనే రూ.1000 కోట్లతో 175 నియోజకవర్గాల్లో రోడ్లు అభివృద్ధి చేయడం జరిగిందని, సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో అభివృద్ధి-సంక్షేమం రెండుకళ్ళు అనిఅన్నారు. ప్రపంచదేశాలను శాసించే గూగుల్ విశాఖకు రాకతో పెట్టుబడులతో పెద్దపెద్ద కంపెనీలు క్యూలు కడుతున్నారని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గుంతలలేని రహదారులను త్వరలోనే చూస్తారని తెలిపారు. బుధవారం మదనపల్లె ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఎమ్మెల్యే షాజహాన్ భాషతో కలిసి మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వర్షాలు పడుతున్నందున అధ్వానంగా ఉన్న రోడ్లును అభివృద్ధి చేయడం కష్టతరం అవుతున్నట్లు తెలిపారు. వర్షాలు తగ్గిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రహదారిని అభివృద్ధి చేసి, గుంతలు లేని రోడ్లుగా మార్చుతామని మంత్రి తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వంలో రహదారులను అభివృద్ధి చేయడం పూర్తిగా విస్మరించడం వల్లే.. ఈ పరిస్థితి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం 175 నియోజకవర్గాల్లో రూ 1000 కోట్లతో రోడ్లును అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలో సిజెజే సమ్మిట్ కార్యక్రమాన్ని నిర్వహించి రూ.13లక్షల కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలను తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి బ్రాండ్ అంబాసిడర్‌గా గుర్తింపు పొందినట్లు కొనియాడారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి కారణంగా పెట్టుబడిదారులు రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలియజేశారు. సీఎం చంద్రబాబు అనుభవం, నారా లోకేష్ మీద నమ్మకం, వారిరువురు కృషి వల్ల పారిశ్రామిక వేత్తలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నట్లు చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సూచించారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు రాష్ట్రానికి పరిశ్రమలు రాలేదన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు. ప్రస్తుత సీఎం చిత్తశుద్ధితో ప్రతి శాఖను అభివృద్ధి చేసేలా కమిటీలు వేసి అనేక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రశంసించారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక జాతీయ రహదారులను ఆరు లైన్లు, నాలుగు లైన్లుగా మార్చి అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు. ఇన్‌ఫ్రాటెక్చర్ బాగుంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, అభివృద్ధి కూడా వేగవంతంగా జరుగుతుందని చెప్పారు. వైసిపి పాపాల వలన రాష్ట్ర అభివృద్ధిలో చాలా వెనుకబడిపోయిందని మంత్రి ఆగ్రహించారు. ఎమ్మెల్యే షాజహాన్ భాష విన్నపం మేరకు మదనపల్లి నియోజకవర్గంలో రోడ్లును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పట్టణంలోని సీటీఎం రోడ్డు, రామసముద్రం, నిమ్మనపల్లి మండలాలకు డబుల్ రోడ్లు, అనంతపురం రహదారి నుండి బెంగళూరు రోడ్డుకు కలుపుతూ బైపాస్ నిర్మించేలా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదరా?న్, మదనపల్లె బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు షేక్ రెడ్డిషంషీర్, టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఏ మస్తాన్, రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్, రాటకొండ మధుబాబు, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, డైరెక్టర్ నాదెళ్ల శివ, మేకల రెడ్డిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బీసీ జనార్ధన్, ఎమ్మెల్యే, డైరెక్టర్లు



ఏ ఎం ఆర్ వారోత్సవాల్లో భాగంగా రోగులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్లు

## ప్రపంచ ఏఎమ్ఆర్ అవగాహన వారోత్సవాలు

**కనేకల్, నవంబర్ 19:** ప్రపంచ ఏఎంఆర్ అవగాహన వారోత్సవాలు కనేకల్ పట్టణంలోని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యులు మహేంద్ర,నిరీష ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి తీసుకోవాల్సిన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మహేంద్ర మాట్లాడుతూ సూక్ష్మజీవులు( బ్యాక్టీరియా, వైరస్ మరియు ఫంగస్) వంటి వాటి వలన వ్యాధులు వేగంగా ప్రబలడానికి కారణాలవుతాయి. కావున ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని భోజనం చేసే ముందు భోజనం చేసిన తర్వాత చేతులను శుభ్రంగా కడుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



జండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ నాగ ముని రెడ్డి. చుక్కలు రామచంద్రారెడ్డి

## అఖిల భారత సహకార వారోత్సవాలు

**యాడికి, నవంబర్ 19 :** యాడికి మండలం వేముల పాడు గ్రామం సోసైటీ కార్యాలయంలో బుధవారం వ్యవసాయ సంఘ చైర్మెన్ జి. నాగమునిరెడ్డి, చుక్కలూరు రామచంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంఘ చైర్మెన్ జి నాగముని రెడ్డి పతాకావిష్కరణ చేసి కార్యక్రమం ప్రారంభించారు.. చైర్మెన్ నాగమునిరెడ్డి మాట్లాడుతూ నవంబర్ 14 నుండి నవంబర్ 20 వరకు అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహిస్తామని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో సంఘ చైర్మెన్ జి నాగమునిరెడ్డి తో పాటు చుక్కలూరు రామచంద్రారెడ్డి. సంఘ సభ్యులు కులశేఖర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఐకెపి అధికారులు చంద్రశేఖర్, సిబ్బంది

## మన డబ్బు, మన లెక్కపై అవగాహన ర్యాలీ

*ఐకెపి ఎపిఎం చంద్రశేఖర్...*

**యాడికి, నవంబర్ 19 :** యాడికి మండల కేంద్రంలో మనడబ్బులు "మనలెక్కలు" కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించి అవగాహన కలిగించారు. శ్రీ మంజునాథ గ్రామ సంఘం, చెన్నకేశవగ్రామ సంయం. అనామీటర్స్, గ్రామం సంఘం లాడర్లు, సంఘ సభ్యురాలకు మనడబ్బులు, మన లెక్కలుపై అవగాహన ర్యాల నిర్వహించారు. 10 సంఘాలకు ఒక ఈనారి ల చేత సంఘం ఏరాఎటు అయినప్పటి నుండి సంఘం యొక్క ఆర్థిక లావాదేవీలు సభ్యుల వ్యక్తిగత జీవనపాదు. ల వివరాలు మొత్తం సంఘం సభ్యుల సమాచారము. సభ్యుల స్మార్ట్ ఫోన్ నందు అప్డేట్ నందు చూచుకొనుటకు అవకాశం కలుగును, చదువురాని వారికి %ఎశీఅఎవ% ద్వారా (%×ఎ=ూ%) వికీ అవకాశ్రం తమ్మ ఆర్థికలావాదేవిలు తెలుసుకొనే సదుపాయం ప్రభుత్వం %బాజు౹ూ% సంస్థ కల్పంచడం జరిగినది. ఏమైనా సమాచారం తముగా వుండే తమ ఫోన్ నుండి "కంప్లైట్ గ్రివెన్ చేయవచ్చును. ఈ కార్యక్రమంలో %వీూణ,ూావీ%, చంద్రశేఖర్. సీసీలు. అనీమీటర్లు, సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ లో, గ్రామంలో బ్యాంక్ మేనజర్ ఎస్బిఐఆనంద్, రవికుమంద్, స్టేట్ బ్యాంక్ రాయల చెరువు నుంచి చీప్ మేనజర్ ఆనంద్ , బ్రాంచ్ మేనెజర్ రవి కూమార్ , పిష్ ఆఫీసర్ మహింద్ర అలాగే సంఘం సభ్యుయి, బుక్ కిపర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.





అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, టీడీపీ నాయకులు

### విత్తు నుండి విక్రయం దాకా

# అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

### 38 వేల మంది రైతులకు రూ.26.95 కోట్ల లబ్ధి.. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ 2వవిడత చెక్కుల పంపిణీ .. ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు..

**కనేకల్, నవంబర్ 19:** విత్తు నుండి విక్రయం వరకు ప్రతి అడుగులోనూ రైతుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కనేకల్లు మండల కేంద్రంలో ని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో బుధవారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రెండవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల పట్ల ఎంతో బాధ్యతగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడంలో చంద్రబాబు పాలన అనుభవం, పాలనదక్షత ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉజ్వల భవిష్యత్తు దిశగా రాష్ట్రాన్ని ఆయన ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ప్రజల కోసం, వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. పాలన పగ్గాలు చేపట్టిన ఒకటిన్నర ఏడాదిలో ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వమేనన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక చేయూత అందిస్తూ వారిని వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తూ వస్తున్నార న్నారు . అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ రెండవ విడత కింద రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 38 వేల మంది రైతులకు రూ. 26.95 కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్న ప్రజా సమస్యల పరిష్కారంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. రిస్కు తీసుకున్నప్పుడే ఫలితం గొప్పగా ఉంటుందని పలు సందర్భాల్లో చంద్రబాబు నాయుడు నిరూపిస్తూ వస్తున్నారన్నారు. భారీ వరదలకు తుంగభద్ర ప్రాజెక్టు గేటు వరదల్లో కొట్టుకుపోయిన సందర్భంలో అందరిలో ఆందోళన నెలకొందన్నారు. అనుభవమున్న నిపుణులను పంపించి ఎంతో చాకచక్యంగా ఆయన సమస్యను సరిదిద్దారన్నారు. దేశవ్యాప్తంగా యూరియా సమస్య తలెత్తిన సందర్భంలో తనకున్న పాలన అనుభవంతో తక్కువ సమయంలోనే రాష్ట్రంలో సమస్యను చక్కదిద్దారన్నారు. ఉన్నతాధికారులు, మంత్రుల వెంట పడి రాయదుర్గం నియోజకవర్గానికి అధిక శాతం యూరియా తీసుకురావడంలో తాను కూడా సఫలీకృతమైనట్లు వెల్లడించారు. వ్యవసాయాన్నీ లాభసాటిగా మార్చేందుకు, కష్టాన్ని నమ్ముకున్న రైతులు నష్టపోకూడదన్న ఉద్దేశంతో ఆర్థిక చేయూత అందిస్తూ ప్రోత్సహిస్తూ వస్తోందన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్బుగా చేసే ప్రయత్నం మొగ్గ తోడుగుతోందన్నారు. పండ్ల తోటలను భారీ ఎత్తున ప్రోత్సహించి రైతులను ముందుకు నడిపించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందన్నారు. రాయదుర్గం ప్రాంతంలో ఎప్పటి నుంచో వివిధ రకాల పండ్ల తోటలు రైతులు సాగు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి మరింత సహాయ సహకారాన్ని తీసుకొని ఈ ప్రాంతాన్ని ఉద్యాన పంటలకు ప్రసిద్ధి కేంద్రంగా మార్చడానికి ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే కాలవ హామీ ఇచ్చారు. ఈసారి డిసెంబర్ లోనే వరి విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయించి ప్రభుత్వం తరఫున కనీసం మద్దతు ధరపై ధాన్యాన్ని కొనుగోలు చేయిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జగదీష్ బాబు,మండల కన్వీనర్ ఏ.వన్నారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, మాజీ కన్వీనర్ లాలేప్ప, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజ్, మాజీ సర్పంచ్ పకరుద్దీన్ సాహెబ్,బీటీ రమేష్, రైస్ మిల్ చంద్ర, సుదర్శన్, ఆది కేశవ నాయుడు,చాంద్ భాషా, మాబు పీరా, ఎస్.కె మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.





రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు. రైతు మహిళలు అందిస్తున్న వరి పంటను ఆప్యాయంగా స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

# వ్యవసాయ సహకార సంఘాలతో రైతులకు ఎంతో మేలు

### ఘనంగా 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు.. జెండా ఆవిష్కరించిన టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు..

**బెళుగుప్ప, నవంబర్ 19:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతోందని టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన బెళుగుప్పలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సీఈఓ పాండురంగ ఆధ్వర్యంలో 72వ అఖిలభారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాజీ ఎంపీటీసీ కంచిరాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదట వారు రైతులతో కలిసి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం జెండాను ఆవిష్కరించి, వారోత్సవాల ప్రతిజ్ఞ చేశారు. అనంతరం రైతుల సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మరింత అభివృద్ధిని చేశాయన్నారు. ముఖ్యంగా రైతులకు తక్కువ వడ్డీకి రుణాలను అందించడంతోపాటు,రైతు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. వాణిజ్య బ్యాంకుల కంటే సహకార బ్యాంకులతో రైతులకు అన్ని సేవలను అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ బ్యాంకులు కూడా డిజిటలైజేషన్ జరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో బెళుగుప్ప ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. తొందర్లోనే సహకార సంఘం నూతన పాలకమండలిని ఎన్నుకొని అభివృద్ధి చేస్తామన్నారు. సీఈఓ పాండురంగ మాట్లాడుతూ ప్రస్తుతం సొసైటీలో 1673 మంది రైతుల లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. అందులో 505 మంది రైతులు రుణాలను తీసుకున్నారన్నారు. ప్రస్తుతం 7 కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. కేవలం రైతులకు రుణాలను ఇవ్వడమే కాకుండా ఎరువుల వ్యాపారంతో పాటు, సీజన్లో పప్పుశనగ, కంది, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరతో రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. అలాగే రైతులకు తక్కువ ప్రీమియంతో ప్రమాద బీమా సౌకర్యం కూడా ఉందన్నారు. ఇలా రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు,టీడీపీ నాయకులు తగ్గుపర్తి కోనంకి రాజశేఖర్, సీఈఓ పాండురంగ, రైతులు పాల్గొన్నారు.



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారోత్సవాల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున



సహకార జెండాను ఆవిష్కరించి, రైతులతో కలసి ప్రతిజ్ఞ చేస్తున్న టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున , మాజీ ఎంపీటీసీ కంచిరాముడు,సీఈఓ పాండురంగ

### విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించండి.. టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున..



బెళుగుప్ప అంగన్వాడీ కేంద్రం -2 విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తున్న టిడిపి జిల్లా కార్యదర్శి

## అంగన్వాడీ కేంద్రం తనిఖీ

**బెళుగుప్ప, నవంబర్ 19:** అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రమైన బెళుగుప్ప లోని అంగన్వాడి సెంటర్ -2 ను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న విద్యార్థులతో ఎంతో ఆప్యాయతగా పలకరించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున అంగన్వాడి సిబ్బందితో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని అంగన్వాడీ టీచర్ కరిబసమ్మ కు సూచించారు . ముఖ్యంగా అంగన్వాడీ సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. విద్యార్థుల యొక్క హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకొని వస్తే మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పాలు గుడ్లు ఇతర సరుకులను పరిశీలించారు.



అంగన్వాడి టీచర్ కరివసమ్మతో మాట్లాడుతున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున

## అర్బన్ లోకల్ బాడీ పరిధిలో సామర్థ్యవృద్ధి శిక్షణ కార్యక్రమాలు

**తాడిపత్రి, నవంబర్ 19:** తాడిపత్రి మునిసిపాలిటీ అర్బన్ లోకల్ బాడీ పరిధిలో నవంబర్ 18, 19, 20 తేదీల్లో సామర్థ్యవృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయని మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ తెలిపారు. స్వచ్ఛాంధ్ర%-%స్వర్ణాంధ్ర ఆధ్వర్యంలో సాహస్ - వాష్-1 సహకారంతో దివాకర్ ఆడిటోరియంలో జరిగిన ఈ శిక్షణల్లో 18వ తేదీన మెప్మా రిసోర్స్ పర్సన్స్, 19, 20 తేదీల్లో శానిటేషన్ వర్కర్స్, శానిటేషన్ స్టాఫ్ పాల్గొన్నారు. ఈ శిక్షణలో శానిటేషన్ పనుల నాణ్యత, వ్యర్థాల వర్గీకరణ, డోర్-టు-డోర్ కలెక్షన్, భద్రతా పరికరాల వినియోగం, ఫీల్డ్ మానిటరింగ్, స్వచ్ఛ సర్వేక్షణ మార్గదర్శకాలపై నిపుణులు వివరించారు. ప్రాక్టికల్ డెమోలు, విజువల్ సెషన్ల ద్వారా పాల్గొన్నవారికి సమగ్ర అవగాహన కల్పించారు. శానిటేషన్ సేవల నాణ్యతను మెరుగుపరచడంలో ఇలాంటి శిక్షణలు కీలకమని అధికారులు పేర్కొన్నారు

కార్యక్రమంలో సీబీ స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ అర్జున్ ప్రసాద్, సీబీ కోఆర్డినేటర్స్ మురళి, జగదీశ్, ఏఈ నాగేంద్ర, దినేష్, రీసోర్స్ పర్సన్స్ రమాదేవి, సాయి గౌతమ్ పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం



శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

## శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా కార్తీక దీపోత్సవం

### భక్తిశ్రద్ధలతో కార్తీక దామోదర వ్రతం..

**బెళుగుప్ప, నవంబర్ 19:** బెళుగుప్ప శ్రీ వినాయక నగర్ లో కొలువైన శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి బుధవారాన్ని పురస్కరించుకొని ఘనంగా కార్తీక దీపోత్సవం నిర్వహించారు. బుధవారం సాయంత్రం ఆలయ అభివృద్ధి కమిటీ సహకారంతో, ఆలయ ప్రధాన అర్చకులు రాంబాబు స్వామి ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి మూలవిరాట్ కు పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో అర్చకులు రాంబాబు స్వామి కార్తీక దామోదర వ్రతాన్ని చేయించారు. పూజల్లో పాల్గొన్న భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయంలో కార్తీకదీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన వితరణ చేశారు..



ప్రత్యేక అలంకరణలో శ్రీ విఘ్నేశ్వర స్వామి



కార్తీక దామోదర వ్రతం నిర్వహించిన దృశ్యం





కార్తీకదీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు



పిన్నేపల్లి గ్రామంలో మురికి కాలువను శుభ్రం చేస్తున్న దృశ్యం

## పిన్నేపల్లి ఎస్సీ కాలనీ మురికి సమస్య పరిష్కారం

### ఈనాటి తెలుగోడు వార్తకు స్పందన..

**యాడికి, నవంబర్ 19 :** యాడికి మేజర్ పంచాయితీ పరిధిలోని పిన్నేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో రోడ్డుపై రోడ్డుపై మురికి నీరు నిలిచి ఉండడం విద్యార్థులకు ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉండేది వీటిని బుధవారం ఈనాటి తెలుగోడు దిలపత్రికలో రోడ్డుపై పారుతున్న మురికి నీరు అనే వార్త రావడంతో డిప్యూటీ ఎంపీటీవో.యాడికి పంచాయితీ ఇంచార్జ్ ఈవో శశికళ స్పందించి వెంటనే బుధవారం ఉదయమే పంచాయితీ సిబ్బందితో రోడ్డుపై నీరు నిలబడిన రోడ్డుపై మట్టిని తో హైట్ చేసి పరిశుభ్రం చేశారు అలాగే కాల్వల లో పరిశుభ్రం చేశారు. పత్రికల్లో రావడంతో పరిశుభ్రం చేయడంతో కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు



పిన్నేపల్లి ఎస్సీ కాలనీలో మురికినీరు నిలువ ఉండకుండా మట్టి వేస్తున్న దృశ్యం

## పరిశుభ్రత పాటిస్తూ మొక్కలు పెంచాలి

### టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున..

**బెళుగుప్ప, నవంబర్ 19:**
బెళుగుప్ప మండలంలోని ప్రతి గ్రామంలోనూ పరిశుభ్రతను.. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపిఎం సురేఖ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు ఏపీఎం సురేఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర లో భాగంగా పరిశుభ్రత- పచ్చదనంపై వెలుగు ఆనిమేటర్లకు అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 19 పంచాయతీల మహిళా సంఘ సభ్యులకు 40 గ్రామాల యానిమేటర్లకు అవగాహన, ఒకరోజు శిక్షణ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఎంపీడీవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు పరిశుభ్రత పాటించాలని అలాగే చెట్ల పంపకాన్ని చేపట్టాలని.. ప్రతి ఇంటి చుట్టుపక్కల పరిసరాలలోనూ రోడ్లలోనూ చెత్త చెదారం ఉండకూడదని, ప్లాస్టిక్ వాడకాన్ని కచ్చితంగా నిషేధించాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లు ప్రతి గ్రామంలోనూ పని చేయాలని వారు తెచ్చే చెత్తబుట్టలోనే చెత్త వెయ్యాలని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలన్నారు ప్రతి గ్రామంలోనూ రోడ్లలోనూ ప్రతి అన్ని కాలనీ ల లోను బ్లీచింగ్ పౌడర్ ను చల్లుతున్నారా? లేదా అని మహిళా సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మండలములో ప్రతి ఇంటికి ప్రతి గ్రామానికి ప్రతి మహిళ కుటుంబానికి కూడా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నీలం రంగు, పచ్చ రంగు చెత్త వేసే చెత్త బుట్టలను పంపిణీ చేయబోతున్నారన్నారు.ప్రతి మహిళ తన ఇంటి చుట్టూ పరిసరాలలోనూ పరిశుభ్రత పాటించాలన్నారు. అదేవిధంగా ప్రతి సంఘ సభ్యురాలతోనూ వారి ఆధార్ నెంబర్ మరియు వారికి వచ్చే ఓటీపీలతోనూ వారి పంచాయతీలకు సంబంధించి పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాన్ని కచ్చితంగా అమలు చేసేందుకు మహిళ సీఆర్పీలుగా వారిని ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ సమావేశంలో టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపిఎం సురేఖ, డి అర్ పి లు, సీసీ లు రాంప్రభూ, మంజునాథ, శివప్రసాద్, నారాయణప్ప, మండల సమాఖ్య లీడర్ లు భాగ్యమ్మ, శ్రీవాణి, పంచాయితీల గ్రామ సంఘం లీడర్లు, యానిమేటర్లు పాల్గొన్నారు.



యానిమేటర్ల ఒకరోజు శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న వెలుగు ఏపీఎం సురేఖ



మాట్లాడుతున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్‌తో రైతుల కళ్ళల్లో ఆనందం.. 90 శాతం సబ్సిడీతో డ్రిప్.. టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున.. మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప,.

**బెళుగుప్ప, నవంబర్ 19:**
రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకంతో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందని టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, సహకార సంఘం మాజీ అధ్యక్షులు వెంకట నాయుడు, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన బెళుగుప్ప పంచాయతీ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం రెండవ విడత పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీంతో రైతులకు 7వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, సహకార సంఘం మాజీ అధ్యక్షులు వెంకట నాయుడు, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా రెండవ విడత 7వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రణాళిక బద్ధంగా ప్రజా పాలనలో అడుగు వేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ పథకాలనే కాకుండా ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమంతో పాటు, రైతులకు సాగునీరును అందించే దిశగా కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులకు డ్రిప్ పరికరాలను అందించిన దాఖలు లేవన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన రైతులందరికీ 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలను అందించిందన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేసి, అధిక శాతం నీటిని జీడిపల్లి రిజర్వాయర్ కు అందించడం జరిగిందన్నారు. సమృద్ధిగా వర్షాలు కురుస్తుండడంతోపాటు, చెరువులకు నీటిని అందించడంతో గ్రామాల్లో నీటి జ్యాలు ఏర్పడ్డాయన్నారు. గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాలు, తారు రోడ్లు ఏర్పాటు జరుగుతున్నాయన్నారు. అనంతరం మండల తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏవో పృధ్వి సాగర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం రెండవ విడత ను రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోయంబత్తూర్ లో, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు కడప జిల్లా కమలాపురం లో ప్రారంభించారన్నారు. బెళుగుప్ప మండలం వ్యాప్తంగా 8051 మంది రైతులకు అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ద్వారా 5.61 కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం ఉందన్నారు. అందులో అన్నదాత సుఖీభవ పథకంతో 5 వేల రూపాయలు, పీఎం కిసాన్ ద్వారా 2 వేల రూపాయలు మొత్తం 7 వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. మండలంలో ఇంకా ఎవరికైనా రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ డబ్బులు జమ కాకపోతే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో వివరాలను తెలుసుకోవచ్చన్నారు. బెళుగుప్ప మండలంలో 8051 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా 5.61 కోట్ల రూపాయల చెక్కును రైతులతో కలసి టీడీపీ నాయకులు, అధికారులు విడుదల చేశారు. ఈ సమావేశంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏవో పృధ్వి సాగర్,టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, సర్పంచ్ సాలిబాయి, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్, సహకార సంఘం మాజీ అధ్యక్షులు వెంకట నాయుడు, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, లక్ష్మీబాయి, నాయకులు నక్కలపల్లి వెంకటరామిరెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది తిమ్మారెడ్డి, రైతులు పాల్గొన్నారు.


అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకం చెక్కును విడుదల చేస్తున్న టీడీపీ నాయకులు మల్లికార్జున, దుద్దేకుంట తిమ్మప్ప, ఆవులన్న రాము వెంకట్ నాయుడు తహసిల్దార్ అనిల్ కుమార్ ఎంపీడీవో లక్ష్మీనారాయణ ఏవో పృథ్వీ


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, తహసిల్దార్ అనిల్ కుమార్

## యాడికి మండల టిడిపి కన్వీనర్‌గా దడియాల ఆదినారాయణ యాదవ్

### బిసీలకు యాడికి మండల టిడిపి కన్వీనర్ పదవి..

**యాడికి, నవంబర్ 19 :**
యాడికి మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్‌గా బీసీ కులానికి చెందిన దడియాల ఆదినారాయణ యాదవ్ ఎంపికయ్యారు. బుధవారం తాడిపత్రి ఎమ్మెల్యే జైసి అస్మిత్ రెడ్డి ఈ మేరకు ప్రకటించారు. ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డికి మునిసిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అభిమానులకు దడియాల ఆదినారాయణ కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు 33 సంవత్సరాల అనంతరం యాడికి మండలానికి తెలుగుదేశం పార్టీ బీసీలకు మండల కన్వీనర్ గా దడియాల ఆదినారాయణ యాదవ్ కు ఇవ్వడంతో మొదటిసారిగా బీసీలకు పదవి ఇవ్వడం ఇదే తొలిసారి యాడికి గ్రామానికి చెందిన వారిలో రెండవ వారు ఆదినారాయణ కావడం విశేషం.

యాడికి మండలంలోని తెలుగు దేశం పార్టీకి స్థిరమైనుసాంప్రదాయ ఓటు బ్యాంకు ఉండటం, అందులో బీసీసామాజిక వర్గాల ప్రాధాన్యత బలంగా ఉండటం కాదనలేని వాస్తవం. ప్రత్యేకంగా బీసీల పార్టీ అని చెప్పుకునే తెలుగు దేశానికి ఇప్పటి వరకు బీసీ నాయకులు ఎవరూ మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టలేదు. దాదాపు 33 ఏళ్లుగా యాడికి మండలంలో కమ్మ, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వెంకట్రామయ్య. నారాయణరెడ్డి. విజయ్ నాయుడు. రామచంద్ర రెడ్డి చిన్న వెంకటనాయుడు. గుత్తి నాగముని రెడ్డి. కేశవ చౌదరి. అనిల్ కుమార్, రుద్రమ నాయుడు వారే సారథ్యం వహిస్తూ వచ్చారు. ఇప్పుడు దడియాల ఆదినారాయణ కు బీసీలకు వర్తించింది. ప్రస్తుతం కార్యకర్తల అభిప్రాయ సేకరణ ద్వారా పార్టీ మండల కన్వీనర్ ను ఎంపిక చేస్తుండగా, బీసీ సామాజిక వర్గానికి చెందిన దడియాల ఆదినారాయణకు మెజారిటీ కార్యకర్తల ఆదరణ లభించినట్లు పార్టీ శ్రేణుల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. 2010 నుంచి పార్టీని అంటిపెట్టుకున్న దడియాల ఆదినారాయణ యాదవ సామాజిక వర్గానికి -చెందినవారు కాగా, ఒకసారి ఎంపీటీసీ సభ్యులుగా కూడా- ఎన్నికయ్యారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన దడియాల ఆదినారాయణను కన్వీనరుగా ఎంపిక చేస్తుండటం పట్లుసర్వత్రా సదా-భిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 9 మంది తెదేపా మండల - కన్వీనర్లుగా వ్యవహరించగా రూపునేని వెంకట్రామయ్య-ఒక్కరే మండల కేంద్రానికి చెందిన వారు కావడం గమనార్హం. ఇప్పుడు రెండోవారు దడియాల ఆదినారాయణ యాదవ్ ప్రస్తుతం మరో సారీ మండల కేంద్రానికి చెందిన ఆదినారాయణ యాదవ్ బాధ్యతలు చేపట్టారు, పత్యర్థి పార్టీ మండల కన్వీనరూ కూడా బీసీ సామాజిక వర్గానికి చెంది నవారు కావడంతో.. - సమీకరణలన్నీ చక్కగా కుదిరాయని స్థానికులు భావిస్తున్నారు. అయితే పార్టీ పెద్దల నిర్ణయం కూడా సరి అయిన నిర్ణయం తీసుకోవడంతో యాడికి మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గా బిసి చెందిన దడియాల ఆదినారాయణ యాదవ్ కు ఇవ్వడం జరిగింది. కన్వీనర్ గా ఇచ్చి నందుకు ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి కి మున్సిపాల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డికి మండల నాయకులు కార్యకర్తలు అభిమానులకు కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.


యాడికి మండల నూతన టిడిపి కన్వీనర్ దడియాల ఆదినారాయణ


ఎమ్మెల్యే జైసి అస్మిత్ రెడ్డిని కలిసిన టిడిపి నూతన మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాదవ్

# బాలికలు విద్యారంగంలో రాణించాలి

### ఐసీడీఎస్ సిడిపిఓ సాజిదా బేగం..

**యాడికి, నవంబర్ 19 :**
బాలికలు విద్యారంగంలో రాణించాలని ఐసీడీఎస్ సిడిపిఓ సాజిదా బేగం అన్నారు. బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఓ ఆనంద్ ఆదేశాల మేరకు యాడికి మండల పరిదిలోని వేములపాడు గ్రామంలోని కస్తూరబా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం ఐసీడీఎస్ సిడిపిఓ సాజిదా బేగం. సూపర్వైజర్ విజయ్ కుమారి. శంషాద్ బేగం. పాఠశాల ఎస్ ఓ నిర్మల కుమారి ఆద్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా సిడిపిఓ సాజిదా బేగం పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులతో సమావేశంలో మాట్లాడుతూ బాలికలు విద్యలో రానిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇదేక్రమంలో వారికి సామాజిక ఆరోగ్య వ్యక్తిగత అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని అందువల్ల బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉపన్నమైనప్పుడు బాలికలు ఫిర్యాదుల బాక్సులో సమస్య తీవ్రతను వివరిస్తూ లిఖితపూర్వకంగా అందులో పొందుపరచాలని, 18 సంవత్సరాలు పూర్తయ్యేవరకు వివాహం చేసుకోకూడదంటూ ఎలాంటి ముప్పు వాటిల్లినా.. హక్కులకు భంగం కలిగినా.. వెంటనే హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ఈక్రమంలో బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవటం ద్వార ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని తెలియజేశారు. ప్రస్తుత వాతావరణ మార్పుల నేపద్యంలో సీజనల్ వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని ఈనేపద్యంలో ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. అలాగే మిషన్ శక్తి అనేది భారత ప్రభుత్వం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న నది అన్నారు. విద్యార్థినిలు బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎస్.సాజిద బేగం, సూపర్వైజర్ విజయ్ కుమారి. శంషాద్ బేగం. ఎస్ ఓ నిర్మల కుమారి. పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి. మహిళ పోలీసులు. పాఠశాల ఉపాద్యాయ బృందం, అంగన్వాడీ


మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఓ సాజిదా బేగం


వేములపాడు కస్తూరబా గాంధీ బాలికల పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఓ సాజిదా బేగం

# భక్తిశ్రద్ధలతో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి నవజ్యోతుల ఉత్సవం

**యాడికి. నవంబర్ 19 :**
యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్ ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో కార్తీక మాసం ముగింపుని పురస్కరించుకొని తోగట వీర క్షత్రీయ అధ్వర్యంలో 9 జ్యోతుల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుండి భారీ ర్యాలీగా ఊరేగిస్తూ అమ్మవారికి సమర్పించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో జ్యోతులను తలపై పెట్టుకుని భక్తి గీతాల నడుమ నాట్యం చేసుకుంటూ దేవరకట్ట వద్ద నుండి మార్కండేయ స్వామి ఆలయం సమీపం మీదుగా భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి దేవి నవజ్యోతుల ఉత్సవం నిర్వహించారు.అనంతరం వైశ్యవీధి, మెయిన్ బజార్లో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం సంత మార్కెట్లో ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో జ్యోతులను అమ్మవారికి సమర్పించారు. ప్రత్యేక పూజలు కార్యక్రమము నిర్వహించి భక్తులకు ప్రసాదములు పంపిణీ చేశారు. అమ్మవారి ఆలయాలు అందంగా విద్యుత్ దీపాలతో పూలతో అలంకరించారు. శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలు రంగు రంగు పూలతో అలంకరించారు. ఈ జ్యోతుల ఉత్సవంలో చాగంటి చౌడమ్మ అమ్మవారు గ్రామంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈఉత్సవంలో నాయకులు బొంబాయి రమేష్ నాయుడు. బాల రమేష్ బాబు. ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ పాల్గొన్నారు.




యాడికి లో చూడమ్మా అమ్మవారి జ్యోతులు భక్త గీతాలతో నాట్యం చేస్తున్న భక్తులు



చౌడేశ్వరి దేవి జ్యోతులతో గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం


చాగంటి చౌడప్ప అమ్మవారు



## నిన్న అదితి.. నేడు శ్రియ

నటి అదితిరావు హైదరి పేరుతో ఇటీవల నకిలీ వాట్సప్ క్రియేట్ చేసి ఒక వ్యక్తి ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో నటి శ్రియ శరణ్ ఈ నకిలీ వాట్సప్ బారినపడ్డారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. అభిమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వాట్సప్ ఎవరిదో నాకు తెలియదు. దయచేసి ఇలాంటివారితో చాట్ చేసి మీ విలువైన సమయాన్ని వృథా చేసుకోకండి. ఇలా జరగడం నాకు బాధగా ఉంది. ఇది నేను కాదు.. ఈ నంబర్ నాది కాదు. దురదృష్టం ఏంటంటే.. ఈ వ్యక్తి నా సన్నిహితులను నేను కలిసి వర్క్ చేయనున్న వారికి మెసేజ్‌లు చేస్తున్నాడు. అందరూ అప్రమత్తంగా ఉండండి అంటూ శ్రియ తెలిపారు. తన పేరు, ఫొటో వినియోగిస్తూ ఓ వ్యక్తి ఫొటోగ్రాఫర్లను మోసం చేస్తున్నాడని, అలాంటి ఫేక్ అకౌంట్ నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ నటి అదితిరావు హైదరి ఇటీవల విజ్ఞప్తి చేశారు. 'నా పేరుతో పాటు ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టుకొని.. ఫొటోషూట్స్ పేరిట పలువురు ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేస్తున్నట్టు తెలిసింది. ఫొటోషూట్ లాంటి వాటికోసం ఎవరినైనా కాంటాక్ట్ అవ్వాలన్నా.. నేను వ్యక్తిగత ఫోన్ నంబరు వాడను. నా టీమ్ ద్వారానే వారిని సంప్రదిస్తుంటా. ఒకవేళ మీకు ఇలాంటి మెసేజ్‌లు వస్తే.. మా ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తెలియజేయండి' అని పేర్కొన్నారు.

# వారణాసి నుంచి రణకుంభ పాట విడుదల




దిగ్గజ దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం వారణాసి. ఈ సినిమాకు కేఎల్ నారాయణ నిర్మాతగా వ్యవహరిస్తుండగా ఎంఎం కీరవాణి సంగీత అందించబోతున్నాడు. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కుంభ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఇటీవలే ఈ మూవీ గ్లోబ్ ట్రాటర్ పేరుతో ఈవెంట్‌ను జరుపుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇందులో పాడిన పృథ్వీరాజ్‌కి సంబంధించిన 'రణ కుంభ' పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 'ప్రళయం ప్రళయం' అంటూ సాగే ఈ పాట గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది.

'వారణాసి' సినిమాకు సంబంధించి ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో గ్లోబ్ ట్రాటర్ అనే పేరుతో ఈవెంట్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుక మొదట ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో మాత్రమే స్ట్రీమింగ్ అయ్యింది. అయితే తాజాగా ఈ వేడుకకు సంబంధించిన మొత్తం వీడియోను చిత్రబృందం యూట్యూబ్ వేదికగా వదిలింది. గంట 37 నిమిషాల నిడివి కలిగిన ఈ వీడియో ప్రస్తుతం డిజిటల్ వేదికగా వైరల్‌గా మారింది. కాగా ఈ వేడుకకు సంబంధించిన వీడియోకు వీక్షకుల సంఖ్య కూడా పెరుగుతోంది.

# మరో వివాదంలో నటుడు ధనుష్



టీవీ నటి మాన్యా ఆనంద్ సంచలన వ్యాఖ్యలు

నిత్యం ఏదో ఓ వార్తలో ప్రధానంగా నిలిచే తమిళ స్టార్ హీరో ధనుష్ పై మరో కొత్త వివాదం రేగింది. ఈసారి ప్రముఖ టీవీ నటి మాన్యా ఆనంద్ చేసిన సంచలన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించిన విషయాలు ఇప్పుడు తమిళ సినీ పరిశ్రమలో పెద్ద కలకలం రేపుతున్నాయి.వివరాల్లోకి వెళితే.. ధనుష్ హీరోగా చేస్తున్న ఓ సినిమాలో ముఖ్యమైన పాత్ర ఇస్తామని చెప్పి ఆయన మేనేజర్ శ్రేయాస్ తనను సంప్రదించాడని, నేను కూడా 'ఒక మంచి అవకాశం వస్తుందని నిజంగా నమ్మాను. కానీ రోజులు గడిచేకొద్దీ వాళ్లు అడిగిన మాటలు, ప్రవర్తన చూసి నేను షాక్ అయ్యానని పేర్కొంది. 'పాత్ర కోసం కొన్ని కమిట్‌మెంట్‌లు ఇవ్వాలి' అని సూచిస్తూ, ధనుష్‌తో 'అడ్జస్ట్మెంట్' చేయాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆమె ఆరోపించింది. వారి అసలు ఉద్దేశం త్వరగానే తెలుసుకుని నేను జాగ్రత్త పడ్డానని కానీ పాత్ర కోసం మహిళలపై ఇలాంటి ఒత్తిడి తేవడం చాలా తప్పని మాన్యా ఇంటర్వ్యూలో తెలిపింది. ఆ విషయం నన్ను తీవ్రంగా కలచివేసిందని వివరించింది. ఇంకా మాన్యా మాట్లాడుతూ..ఇలాంటి ఒత్తిళ్లు, 'అడ్జస్ట్మెంట్' పేరుతో జరిగే అనైతిక డిమాండ్లు చిత్రపరిశ్రమలో ఇంకా కొనసాగుతున్నాయని, కొత్తగా వచ్చే నటీమణులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు భయంతో బయట పెట్టలేరని, ఈ విషయాలు బహిరంగంగా చెప్పడానికి చాలా ధైర్యం కావాలని, తనలాంటి వారు మాట్లాడితేనే మార్పు వస్తుందని ఆమె అన్నారు. అయితే.. అమె ఈ ఘటన ఎప్పుడు జరిగింది, ఏ సినిమా విషయంలో చోటు చేసుకున్నది, ఇప్పుడే ఎందుకు బయట పెట్టిందనే విషయాలు మాత్రం చెప్పలేదు.అయితే అయితే ధనుష్, లేదా ఆయన టీమ్, మేనేజర్ శ్రేయాస్ ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదు. అయితే.. వైరల్‌గా మారిన ఈ వివాదంపై అరోపణలు చేసిన నటి మాన్యా ఆనంద్ స్పందించి ఇన్స్టాలో ఓ న్యూస్ షేర్ చేసుకుంది. నా ఇంటర్వ్యూ అధారంగా చాలా ఛానళ్లు ధనుష్‌పై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయని స్పష్టం చేసింది. దయచేసి ఒరిజినల్ వీడియోను చూసి ఓ నిర్ణయానికి వచ్చి మట్లాడండి అని కోరింది. నన్ను సంప్రదించిన వ్యక్తి తన పేరు శ్రేయాస్ అని చెప్పుకుంటూ సినిమాకి అవకాశాలు ఇస్తానని మాట్లాడిన వ్యక్తి నిజమైనవాడు కాకపోవచ్చని నేను ఆ వీడియోలో స్పష్టంగా పేర్కొన్నానని, ఆ నంబర్‌ను ధనుష్ సర్ టీమ్‌కు పంపించి నిజానిజాలు తెలుసుకుంటానని కూడా చెప్పానని వివరించింది. అందరూ దయచేసి తప్పుడు వార్తలు వైరల్ చేయవద్దని వేడుకుంది..

# డిసెంబర్ 31 నుంచి నటనకు స్వస్తి

సినీ ప్రస్థానానికి గుడ్‌బై చెప్పిన నటి తులసి ప్రముఖ నటి తులసి తన దశాబ్దాల సినీ ప్రస్థానానికి ముగింపు పలికారు. డిసెంబరు 31 నుంచి అధికారికంగా రిటైర్‌మెంట్ తీసుకుంటున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. తన రిటైర్‌మెంట్ జీవితాన్ని షిరిడీ సాయిబాబాకు అంకితం చేస్తున్నట్లు ఆమె తెలిపి అభిమానులను భావోద్వేగానికి గురిచేశారు. 1967లో బాలనటిగా రంగప్రవేశం చేసిన తులసి ఇప్పటి వరకు సుమారు 300కు పైగా తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, భోజ్‌పురి చిత్రాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఇటీవలి వరకు ఆమె అనేక సినిమాల్లో క్యారెక్టర్ పాత్రలు వేసి మెప్పిస్తూ వచ్చారు. డిసెంబరు 31న షిరిడీ దర్శనానికి వెళ్తున్నానని, ఆ రోజు నుంచే తన రిటైర్‌మెంట్ ఉంటుందని ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. రిటైర్‌మెంట్ జీవితాన్ని సాయిబాబాకు అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 1967లో తులసి సినీ రంగ ప్రవేశం చేశారు. 1974లో బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన తమిళ చిత్రం 'అరంగేట్రం'లో బాలనటిగా ఆమెకు మంచి గుర్తింపు వచ్చింది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, భోజ్‌పురి భాషల్లో సుమారు 300 చిత్రాల్లో నటించారు. కన్నడ దర్శకుడు శివమణిని వివాహం చేసుకున్న తర్వాత కొంతకాలం నటనకు విరామం ఇచ్చారు. అనంతరం క్యారెక్టర్ ఆర్టిస్టుగా రీ ఎంట్రీ ఇచ్చారు.విశ్వనాధ్ సినిమాల్లో ఎక్కువగా నటించిన తులసికి బాలనటిగా శంకరాభరణం ఎనలేని కీర్తిని తీసుకు వచ్చింది. ఆ తర్వాత చిరంజీవి హీరోగా వచ్చిన శుభలేఖ సినిమాలో సుధాకర్‌కు జోడీగా మెప్పించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.